www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 80 మంగళవారం, ఆగస్టు 04, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్

# శస్త్రచికిత్సలు పూర్తి



**హైదరాబాద్, ఆగస్టు 3 :** నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్? డైరెక్టర్? రాహుల్? దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రోబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రోబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందని చెప్పుకొచ్చారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు: దామోదరనిమ్స్‌లో రెండున్నరేళ్లలో 1,000 రోబోటిక్ సర్జరీలు పూర్తి అయ్యాయని తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఈరోజు (సోమవారం) రాష్ట్ర సచివాలయంలో నిమ్స్ వైద్య బృందం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారిని మంత్రి దామోదర అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడారు. ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికే 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల ను నిమ్స్ పూర్తి చేసిందని వెల్లడించారు. దక్షిణ భారత ప్రభుత్వ రంగంలో తొలి రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్‌ను నిమ్స్ చేసిందని మంత్రి దామోదర చెప్పుకొచ్చారు. 90 శాతానికి పైగా రోబోటిక్ సర్జరీలు ఆరోగ్యశ్రీ, సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఉచితమని తెలిపారు. యూరాలజీలో 590, గ్యాస్ట్రోలో 248, ఆంకాలజీలో 162 రోబోటిక్ సర్జరీలు జరుగుతాయని వివరించారు. ఎంఎన్‌జే లోనూ విజయ వంతంగా రోబోటిక్ సర్జరీలు నిర్వహి స్తున్న ట్లు చెప్పుకొచ్చారు. కొత్త టిమ్స్, గాంధీ, ఉస్మానియాలో రోబోటిక్ ఆపరే షన్ థియేటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ స్థాయి వైద్య సేవల ను అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

## ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం

# సంతోషకరం



**ఢిల్లీ, ఆగస్టు 3 :** డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు. ాఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్ని రకాలుగా బాధ్యత వహిం చానని తెలిపారు. తాను కేంద్ర మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా ప్రత్యేక కృషి చేశానని చెప్పుకొచ్చారు. 25 ఏళ్లపా టు ఈ మైన్ నడుస్తుంది. తన సహకారం ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోష కరమైన విషయమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో (3 ఆగస్టు, 2026) వేలం ప్రక్రియ పూర్తయిపోయిందని వెల్లడించారు. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు ాఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని స్పష్టం చేశారు.

## జోగినిలకు ప్రత్యేక గుర్తింపు..

# గుర్తింపు కార్డులు జారీ చేస్తాం



**హైదరాబాద్, ఆగస్టు 3:** లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడం తో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో వారిని కో-ఆప్షన్ సభ్యులుగా తీసుకునే దిశగా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అమ్మవారికి సేవ చేసే వారికి మూడు శాఖల సమన్వయంతో లాల్‌దర్వాజా బోనాల సందర్భంగా మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తామని, జోగినిలకు అధికారిక గుర్తింపు కల్పించే అంశంపై సంబంధిత మంత్రితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## వాటిపై వివరణ ఇచ్చేందుకు మోదీ, అమిత్ షా సభకు రావాలి



**న్యూ ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. ఇటీవల జరిగిన విద్యార్థుల నిరసనల అణచివేత, అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం వంటి అంశాలపై ప్రభుత్వ వైఖరిని వివరించేందుకు ప్రధాని మోదీ, అమిత్ షా పార్లమెంట్‌కు రావాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై ఇరువురు సభకు వచ్చి తమ అభిప్రాయాలను తెలియజేయాలని తాము కోరుతున్నామని తెలిపారు. ఈ అంశాలపై మోదీ, అమిత్ షా తమ వైఖరి ఏంటో తెలియజేయాలని కోరారు. ఈ మేరకు ప్రముఖ వార్తాసంస్థతో ఏఎన్‌ఐతో మాట్లాడుతూ ఖర్గే వ్యాఖ్యానించారు. ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జులై 20న విద్యార్థులు చేపట్టిన నిరసనలను మోదీ ప్రభుత్వం నిర్వహించిన తీరును మల్లికా ర్జున ఖర్గే తప్పుపట్టారు. "ఢిల్లీలో విద్యార్థుల నిరసనల సమయంలో స్టూడెంట్స్‌పై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు.

## నేను సంతోషంగా లేను..

# తీవ్ర ఆగ్రహంతో ఉన్నాను

**సికింద్రాబాద్ :** ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ముగింపు ఘట్టానికి చేరుకుంది. బోనాల ఉత్సవాల్లో అత్యంత కీలకమైన సంప్రదాయ 'రంగం' కార్యక్రమంలో మాతంగి స్వర్ణలత పచ్చిండీ (మట్టికుండ) పై నిలబడి అమ్మవారి భవిష్యవాణిని వినిపించారు. ఆలయంలోకి ప్రవేశించిన ఆమె తీవ్ర భావోద్వేగానికి, ఆగ్రహానికి లోనై మాట్లాడటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. తన ప్రశ్నలకు ఎవరూ సరైన సమాధానం చెప్పడం లేదని, చెప్పిన మాటలను ఆచరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ అమ్మవారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ఏదీ?.. నేను ఆగ్రహంతో ఉన్నాను. రంగం భవిష్యవాణిలో స్వర్ణలత మాట్లాడుతూ అధికారుల తీరుపై, ప్రజల ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు..నేను సంతోషంగా రాలేదు.. తీవ్ర ఆగ్రహంతో వచ్చాను! గత రెండేళ్లుగా నా విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని చెబుతున్నారు తప్ప ఇప్పటివరకు ఆ పని పూర్తి చేయలేదు. మీపై నాకు కోపం ఉన్నప్పటికీ, ఎలాంటి ప్రమాదాలు రాకుండా నేనే కాపాడుకుంటూ వస్తున్నాను. ఇప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోండి. మరో ఆరు నెలల్లో నా విగ్రహ ప్రతిష్ఠాపన పూర్తి చేయాలి. అది పూర్తయితే మీరు కోరినవన్నీ నెరవేర్చి మేలు చేస్తాను. భారీ వర్షాలు, అగ్నిప్రమాదాల హెచ్చరికఈ ఏడాది ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశముందని భవిష్యవాణిలో స్పష్టం చేశారు..వర్షాలు ఉ వరదలు: ఈ సంవత్సరం వర్షాలు కుంభవర్షాల్లా కురుస్తాయని, భారీ వర్షాలు ఇంకా వరదల వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయే, కొట్టుకుపోయే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. ప్రమాదాలు: ఆకస్మిక అగ్నిప్రమాదాలు, తీవ్ర ప్రాణనష్టాలు జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అయితే పాడిపంటలు మాత్రం సమృద్ధిగా బాగుంటాయని ఓదార్చారు.



## డేటా ఆధారిత పాలనకు


# ప్రాధాన్యం ఇవ్వాలి



**అమరావతి, ఆగస్టు 3 :** అన్ని శాఖల్లో డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్‌టీ జీఎస్‌లో డేటా ఆధారిత నిర్ణయాలపై సీఎం చంద్రబాబు (సోమవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. పై అధికారులకు సీఎం మార్గ నిర్దేశం చేశారు. సీఎం సమీక్షకు ఏపీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, ఐటీ, ఆర్‌టీజీ ఎస్, వ్యవసాయం, మున్సిపల్, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆర్‌టీజీ ద్వారా పాలన మరింత సమర్థవంతంగా, సులభంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలతో డేటా వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. ఆయా శాఖల వారీగా డేటా సమన్వయంపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డిపై ప్రభుత్వం ఒత్తిడి చేసిన

# మాట వాస్తవం



**హైదరాబాద్, ఆగస్టు 3:** దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఒత్తిడిలో ఉన్న మాట వాస్తవం.. ఆయనపై రేవంత్ సర్కార్ ఒత్తిడి చేసిన మాట వాస్తవమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొంత మంది ప్రభుత్వంలో ఉన్న వెదవలు ఆయన చేస్తున్న దాడిని, విమర్శలను తట్టుకోలేకపోయారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. పెద్దిసుదర్శన్ రెడ్డి ఇదే భవన్ నుంచి ఇదే సీట్‌లో కూర్చొని సివిల్ సప్లై స్కాంను బయటపెట్టారు. ఇదే సీట్‌లో కూర్చొని విద్యాశాఖలో జరిగిన బంకర్ బెడ్స్ కుంభకోణాన్ని బయటపెట్టారు. మా సుదర్శన్ రెడ్డి అంతటితో ఆగకుండా ఆ కాగితాలు, ఆధారాలు తీసుకెళ్లి ఈడీ ఆఫీస్‌కు వెళ్లి అక్కడ ఇచ్చారు. తర్వాత సుప్రీంకోర్టుకు పోయాడు. బాధాకరమెక్కడంటే సుదర్శన్ రెడ్డి చనిపోయిన మరునాడు మాకు సుప్రీంకోర్టు నుంచి కొంత రిలీఫ్ వచ్చింది.. గైడెన్స్ కూడా వచ్చింది. వీరికి నోటీస్ వచ్చింది. ఇది వాస్తవం ఈ రాష్ట్రంలో మా నాయకులెవరినీ కూడా వేధించకుండా, టార్చర్ చేయకుండా ఈ ప్రభుత్వం లేదు. దురదృష్టవశాత్తు సుదర్శన్ రెడ్డి విషయంలో అన్యాయం జరిగింది. మీరు చూశారు కదా.. అన్నారు. బీసీ రిజర్వేషన్లు మోదీ ఆపారని రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నడు. నువ్వు చేసిన తీర్మానం.. చిత్తు కాగితం. విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కేలా రేవంత్ వ్యాఖ్యలు. విద్యా హక్కు చట్టాన్ని తెచ్చింది సోనియా గాంధీ. ఉద్యోగాలు తగ్గిపోయాయి. 7 వేల ఐటీ ఉద్యోగాలు పోయాయి. ఎందుకు పోయా యో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. సీఎం రేవంత్, విద్యా శాఖ అట్టర్ ఫ్లాప్. అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే రేవంత్ అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు.

## న్యాయమూర్తుల సంఖ్య సవరణ

# బిల్లు ఆమోదం



**ఢిల్లీ:** లోక్‌సభలో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య సవరణ బిల్లు-2026 ఆమోదం పొందడంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు హర్షం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో దాదాపు లక్ష పెండింగ్ కేసులు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు కేంద్రం చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్క సంవత్సరంలో 65 వేల కేసులను డిస్పోజ్ చేస్తే.. 75 వేల కొత్త కేసులు నమోదవుతున్నాయని ఈ సందర్భంగా ఎంపీ తెలిపారు. దీంతో కేసుల విచారణను వేగవంతం చేయాలనే లక్ష్యంతోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని రఘునందన్ రావు చెప్పుకొచ్చారు. జడ్జిల సంఖ్య పెంపుతో కక్షిదారులకు ఇబ్బందులు కలగకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుందని ఎంపీ రఘునందన్ రావు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2019లో ఒకసారి, ఇప్పుడు మరోసారి జడ్జిల సంఖ్య పెంచారని తెలిపారు. దేశ ప్రజలకు వేగంగా న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే ఈ బిల్లులను కేంద్రం తీసుకొచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కేంద్రం రూ.7 వేల కోట్లు ఖర్చు చేసిందని ప్రశంసించారు. కొలిజియం విధానానికి వ్యతిరేకంగా సర్వీస్ కమిషన్ తీసుకురావాలని గతంలో ప్రయత్నం జరిగిందని, అయితే సుప్రీంకోర్టు దానిని కొట్టివేసిందని రఘునందన్ రావు గుర్తు చేశారు.

మంగళవారం,
ఆగస్టు 04, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# తెలంగాణ లో డ్రగ్స్ నిర్మూలనకు వై ఏ సి విశేషా కృషి

- వైఏసి రాజేంద్రకు నార్కోటిక్స్ డైరెక్టర్ ప్రశంసలు
- ఉత్తమ ప్రశంసాపత్రం అందజేసిన సందీప్ శాండిల్య



**(వెంకటాపూర్), ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 03 (పీపుల్స్ న్యూస్)** డ్రగ్స్ నిర్మూలనపై సమాజంలో విస్తృత అవగాహన కల్పిస్తున్న యూత్ ఫర్ యాంటీకరప్షన్ సంస్థకు ప్రశంసలు దక్కాయి. సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి చేస్తున్న సేవలు గుర్తించి తెలంగాణ పోలీస్ ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య అభినందనలు తెలుపుతూ ఈగల్ ఫోర్స్ నుంచి ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందజేశారు.తెలంగాణలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు, యువతలో మాదకద్రవ్యాలపై చైతన్యం కల్పించేందుకు చేపడుతున్న సేవలను గుర్తించి ఈ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, యువత భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి తన బృందంతో చేస్తున్న సేవలు, డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అభినందించారు.రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలను తమ సంస్థ నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలందరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# డా. ఓ. రవీందర్ మరణం విద్యారంగానికి, సమాజానికి తీరని లోటు..

**- 'పద్మశ్రీ' మందకృష్ణ మాదిగ**



**రేగొండ,ఆగస్టు 3(పీపుల్స్ న్యూస్)** కాకతీయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఫ్యాకల్టీ--సి)గా సేవలందించిన డా. ఓ. రవీందర్ ఇటీవలికాల మరణం పట్ల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు 'పద్మశ్రీ' మందకృష్ణ మాదిగ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చిన్నకోడేపాక గ్రామంలోని దివంగత డా. ఓ. రవీందర్ సోమవారం స్వగృహానికి మందకృష్ణ మాదిగ సందర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఓదార్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, "డా. ఓ. రవీందర్ విద్యను కేవలం ఉద్యోగంగా కాకుండా సమాజ మార్పుకు శక్తివంతమైన సాధనంగా భావించి పనిచేసిన విద్యావేత్త. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సామాజిక బాధ్యతను చాటడం, పరిశోధన పట్ల ఆసక్తిని పెంచడం వంటి అంశాల్లో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. ఆయన మరణం కుటుంబ సభ్యులకే కాదు, కాకతీయ యూనివర్సిటీకి, విద్యార్థి లోకానికి, విద్యారంగానికి, సమాజానికి తీరని లోటు" అని మందకృష్ణ మాదిగ అన్నారు.ఈ కార్యక్రమంలో డా రవీందర్ ఎం ఆర్ పి ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగఎం ఆర్ పి ఎస్ నాయకులు, బొల్లి బాబు మాదిగ నోముల శ్రీనివాస్ మాదిగ దోర్నాల రాజేందర్ మాదిగ గాజుల బిక్షపతి మాదిగ బట్టు శ్రీనివాస్ మాదిగ చిరుపొంగి చంటి మాదిగ నిరపటి అశోక్ మాదిగ ఈర్ల రాంబాబు మాదిగ ఈర్ల పైడి మాదిగ వెంకన్న మాదిగ స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా రూపకల్పనలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలి.

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి









**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 03 (పీపుల్స్ న్యూస్)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం--2026లో భాగంగా చేపడుతున్న ఓటరు జాబితా రూపకల్పనలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా, తప్పిదాలకు తావులేకుండా పూర్తి చేయాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో అన్ని వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయడంతో పాటు బీఎల్‌వోల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు.శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారు, గుర్తించలేని వారు, మరణించిన వారి జాబితాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, మారిన ఓటర్ల జాబితాపై బీఎల్‌ఏల సంతకాలు తీసుకోవాలని సూచించారు. మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదై ఉంటే వారందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీవీఐపీలు, వీఐపీల ఓటరు మ్యాపింగ్‌ను సహాయ ఎన్నికల నమోదు అధికారులు స్వయంగా పరిశీలించి ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# సంతలో సందడి చేసిన మంత్రి సీతక్క

- కూరగాయలు కొనుగోలు
- రైతులు, వ్యాపారులతో ముచ్చటిస్తూ స్థానిక పరిస్థితులపై ఆరా





**ములుగు జిల్లా ప్రతినిధి (గంగారం), ఆగస్టు 03( పీపుల్స్ న్యూస్)** గంగారం మండల కేంద్రంలోని సంతలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ–శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సోమవారం సందడి చేశారు. సంతలో కూరగాయలు కొనుగోలు చేస్తూ రైతులు, వ్యాపారులతో ఆప్యాయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా సంతలో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు, అమ్మకాలు, రైతులకు లభిస్తున్న గిట్టుబాటు ధరలపై వ్యాపారులు, రైతులను మంత్రి సీతక్క అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంతలో వ్యాపారానికి సంబంధించిన ఇబ్బందులపై వారితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.పజాప్రతినిధిగా, మంత్రిగా ఉన్నప్పటికీ సాధారణ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా మంత్రి సీతక్క సంతలో పర్యటించారు. రైతులు, చిరు వ్యాపారులు, స్థానిక ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.సంతకు వచ్చిన ప్రజలు మంత్రి సీతక్కను ఆప్యాయంగా పలకరించగా, ఆమె కూడా వారితో సరదాగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు, వ్యాపారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైన మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై యువతకు విస్తృత అవగాహన కల్పించాలి.

- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమిష్టి కృషి అవసరం.
- అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్.





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 03 (పీపుల్స్ న్యూస్)** మత్తు పదార్థాల వల్ల సమాజంలో అనేక దుష్పరిణామాలు చోటుచేసుకుంటున్నందున వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని, మత్తు పదార్థాలపై యువతకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్ డ్రగ్స్‌పై అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కెట్‌లో సహజసిద్ధమైన మత్తు పదార్థాలు, సింథటిక్ డ్రగ్స్ అనే రెండు రకాల మత్తు పదార్థాలు అక్రమంగా అందుబాటులో ఉన్నాయని, వాటి తయారీ, రవాణా, విక్రయాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.చట్టాలపై అవగాహన లేకపోయినా ఎవరైనా రైతులు గంజాయి సాగు చేస్తే రైతుబంధు సాయం నిలిపివేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ముఖ్యంగా 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువత, ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు అత్యుత్సాహం ప్రదర్శించాలనే ఉద్దేశంతో మత్తు పదార్థాలను సేవిస్తూ తమ బంగారు భవిష్యత్తును చీకటిమయం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం ఈగల్ ప్రత్యేక బృందాల ద్వారా గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లలోని పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల పరిసర ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తుల ప్రవర్తన భిన్నంగా ఉంటుందని, అలాంటి పరిస్థితులను ఉపాధ్యాయులు, అధికారులు గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. యువత తాత్కాలికంగా శరీర ఆకృతిని పెంపొందించుకోవడం కోసం స్టెరాయిడ్స్‌కు అలవాటు పడటం వారి జీవితంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు.డి-అడిక్షన్ కేంద్రాల ద్వారా మత్తు పదార్థాలకు బానిసైన వారికి చికిత్స అందించి వారిని సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.తెలిసి తెలియక గంజాయి సేవించే వ్యక్తులతో కలిసి తిరిగినా, రవాణా చేసే సమయంలో వారితో ఉన్న చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన చట్టాలపై అవగాహన లేక చాలామంది సహాయం చేస్తున్నారని, సహకరించిన వారిపై కూడా సమాన శిక్షలు అమలవుతాయని స్పష్టం చేశారు.మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా 8712671111 కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.పాఠశాలలు, వసతి గృహాలు, విద్యార్థులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, నార్కోటిక్ డీఎస్పీ రమేష్,ఎస్ డి టీ ప్రతాప్, జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనార్టీ వసతి గృహాల నిర్వాహకులు, అధికారులు పాల్గొన్నారు.



# దేవాదుల అనుసంధానంతో డిపిఎం 38 ఆయకట్టు రైతులకు ఊరట

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**




రేగొండ,ఆగస్టు3పీపుల్స్ న్యూస్)

భూపాలపల్లి నియోజకవర్గంలోని నాలుగు మండలాల రైతుల ఆయకట్టు సాగుకు దేవాదుల అనుసంధానంతో డిబిఎమ్ 38 కాలువల ద్వారా సాగునీరు అందేలా ప్రణాళిక లు సిద్ధమయ్యాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. నియోజకవర్గంలో సోమవారం రేగొండ గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర మాట్లాడారు.తెలుగుదేశం ప్రభుత్వ స్వర్గీయ నందమూరి తారకరామారావు రైతులకు సాగునీరు అందించే లక్ష్యంతో ఎస్సారెస్పీ కాలువలతో లక్ష్యం నెరవేరలేదన్నారు.దానితో డిబిఎం 38 కాలువల ద్వారా గోరీకొత్తపల్లి ,రేగొండ, చిట్యాల టేకుమట్ల చివరి ఆయకట్టు వరకు సాగునీరు తాగునీరు డిపిఎం 38 కాలువల ద్వారా అందించి లక్ష్యం పూర్తి చేస్తామన్నారు. ఎస్సారెస్పీ కాలువలు మల్లంపల్లి నుంచి సుమారు 85 కిలోమీటర్లు వరకు పూర్తయిన ఎస్సారెస్పీ లక్ష్మణ నెరవేరలేదని, అదే కాలువల ద్వారా గోరి కొత్తపల్లి మెయిన్ కాలువలనుంచి దేవాదుల నీరు డిబిఎం 38 అనుసంధాలతో ఇరిగేషన్ అధికారులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే గండ్ర రెండు మండలాల్లో జరిగిన సమావేశంలో ప్రజాప్రతినిధులకు అధికారులకు వెల్లడించారు. బుధవారం హైదరాబాదులో రాష్ట్ర ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి టేకుమట్ల చివరి ఆయకట్టు కాల్వపల్లి వరకు దేవాదుల లింకు ద్వారా ప్రణాళికలను సిద్ధం చేసి అందించనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు రైతులకు సూచించారు. దేవాదుల అనుసంధానంతో ఈబీఎం 38 ల ద్వారా వేల ఎకరాలకు నీరు అందించే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్టు ఎమ్మెల్యే గండ్ర వెల్లడించారు. ఎమ్మెల్యే గండ్ర లక్ష్యం పూర్తయితే గోరీకొత్తపల్లి రేగొండ టేకుమట్ల చిట్యాల సాగు రైతులకు భారీ ఊరట లభిస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అవయవ దానంపై అవగాహన - కిమ్స్ ఆధ్వర్యంలో 'అంగదాన్ జీవన్ సంజీవని అభియాన్' కార్యక్రమం



అవయవ దానం చేయడం ద్వారా ఒక వ్యక్తి మరణానంతరం కూడా పలువురికి జీవం ప్రసాదించగలమని పలువురు వక్తలు పేర్కొన్నారు. సమాజంలో అవయవ దానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు విస్తృత అవగాహన అవసరమని చెప్పారు. జాతీయ స్థాయి అవయవ దాన అవగాహన కార్యక్రమం 'అంగదాన్ జీవన్ సంజీవని అభియాన్?'లో భాగంగా కిమ్స్? కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఛైర్మన్ అండ్? మేనేజింగ్ డైరెక్టర్ డా. బి. భాస్కరరావు పాల్గొన్నారు. కిమ్స్ హాస్పిటల్స్, నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్), కిమ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్?లో ఈ కార్యక్రమం జరిగింది. "అవయవ దానం -- ప్రాణదానం చేయండి, మానవత్వపు వారసత్వాన్ని నిలబెట్టండి" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.మానవతా సేవలో అత్యున్నతమైన కార్యం : అవయవ దానం అనేది మానవతా సేవలో అత్యున్నతమైన కార్యమని కిమ్స్ మెడికల్ ఎడ్యుకేషన్ (అకాడెమిక్స్) డైరెక్టర్ డా. ఎస్. మణిమాల రావు పేర్కొన్నారు. సమాజంలో ప్రతి కుటుంబం ఈ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. మరణానంతరం అవయవ దానం చేయాలనే సంకల్పం ఎన్నో కుటుంబాలకు కొత్త ఆశను ఇస్తుందని చెప్పారు.ఎనిమిది మందికి ప్రాణదానం : గుండె, ఊపిరితిత్తుల మార్పిడి నిపుణుడు డా. సందీప్ అట్టావర్ మాట్లాడుతూ బ్రెయిన్ డెత్ అనంతరం జరిగే అవయవ దానం ద్వారా గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు వంటి కీలక అవయవాలను అవసరమైన రోగులకు మార్పిడి చేసి ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. ఒక అవయవ దాత ఎనిమిది మందికి ప్రాణదానం చేయడంతో పాటు 50 మందికి పైగా జీవన నాణ్యతను మెరుగుపరచగలడని స్పష్టం చేశారు.విద్యాసంస్థలు ముందుకు రావాలి : ఇప్పుడిప్పుడే ప్రజల్లో అవయవాల మార్పిడిపై అవగాహ వస్తోందని కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ డాక్టర్. సహారియా, డాక్టర్. ఉమ మహేశ్వరరావులు అన్నారు. వీటిపై ఇంకా మరింతగా అవగాహన రావాలని చెప్పారు. అవయవాల మార్పిడితో జీవన నాణ్యత పెరుగుతుందన్నారు. యువతలో అవయవ దానంపై సానుకూల దృక్పథం పెంపొందించేందుకు విద్యాసంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కుటుంబ సభ్యులకు సత్కారం :ఆర్గాన్ డోనేషన్, కెడవార్ ట్రాన్స్ ప్లాంట్ సర్వీస్ ప్రెసిడెంట్ కె. మంగాదేవి ఆధ్వర్యంలో అవయవదానం చేసిన వారికి, ఆయా కుటుంబ సభ్యులకు సత్కారం చేశారు.వైద్య ప్రక్రియలపై నిపుణులు అవగాహన : ఈ కార్యక్రమంలో అవయవ దాన ప్రాముఖ్యత, దాత నమోదు విధానం, బ్రెయిన్ డెత్ అనంతరం అనుసరించే వైద్య ప్రక్రియలపై నిపుణులు అవగాహన కల్పించారు. విద్యార్థులు అవయవ కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ సీఓఓ డా. సౌరబ్ లాల్ మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు సమాజంలో అవయవ దాన సందేశాన్ని తీసుకెళ్లే రాయబారులుగా పనిచేయాలని సూచించారు. ఆర్గాన్ డోనేషన్, కెడవార్ ట్రాన్స్ ప్లాంట్ సర్వీస్ ప్రెసిడెంట్ కె. మంగాదేవి ఆధ్వర్యంలో అవయవదానం చేసిన వారికి, ఆయా కుటుంబ సభ్యులకు సత్కారం చేశారు.వైద్య ప్రక్రియలపై నిపుణులు అవగాహన : ఈ కార్యక్రమంలో అవయవ దాన ప్రాముఖ్యత, దాత నమోదు విధానం, బ్రెయిన్ డెత్ అనంతరం అనుసరించే వైద్య ప్రక్రియలపై నిపుణులు అవగాహన కల్పించారు. విద్యార్థులు అవయవ దాన ప్రతిజ్ఞ చేసి అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు డా. హారిణి చెబ్రోలు, అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా నిర్వాహకులు మాట్లాడుతూ "అవయవ దానం మహాదానం, ఒక నిర్ణయం ఎన్నో ప్రాణాలను కాపాడగలదు" అనే సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేయాలని కోరారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

●జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు.






ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 03 ( పీపుల్స్ న్యూస్)

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని తాగేడు మైదానం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు స్టేజి ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం పనితీరును ముందస్తుగా పరిశీలించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు స్టాల్ లు ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసే ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన త్రాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, ఎస్ డి సి ప్రతాప్, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతకు ఆధునిక సదుపాయాల కల్పన.

●శానిటరీ నాప్‌కిన్ ఇన్‌సినిరేటర్లను పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి.










ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 03 ( పీపుల్స్ న్యూస్)

బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతకు ఆధునిక సదుపాయాల ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సూచించారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి శానిటరీ నాప్‌కిన్ ఇన్‌సినిరేటర్ యంత్రాలను జిల్లా విద్యాశాఖ అధికారులకు, కేజీబీవీ జిల్లా సమన్వయ అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ గత ఏడాది స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో పంపిన ప్రతిపాదనల మేరకు ఈ ఏడాది జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మొత్తం 27 శానిటరీ నాప్‌కిన్ ఇన్‌సినిరేటర్ యంత్రాలు జిల్లాకు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటిలో బీసీ సంక్షేమ శాఖకు ఒకటి, మైనారిటీ సంక్షేమ శాఖకు రెండు, ఎస్సీ సంక్షేమ శాఖకు ఒకటి, విద్యాశాఖకు పది, గిరిజన సంక్షేమ శాఖకు పదమూడు యంత్రాలు కేటాయించినట్లు వెల్లడించారు.బాలికల ఆరోగ్య పరిరక్షణలో రుతుక్రమ పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, విద్యాసంస్థల్లో వినియోగించిన శానిటరీ నాప్‌కిన్లను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేందుకు ఈ యంత్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.యంత్రాలను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు ప్రతి నెల వాటి వినియోగ వివరాలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలోని స్వచ్ఛ భారత్ మిషన్ విభాగానికి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.త్వరలో సాంకేతిక నిపుణులు సంబంధిత విద్యాసంస్థలకు వచ్చి యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జి. రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థరెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, స్వచ్ఛ భారత్ మిషన్ సిబ్బంది, చల్వాయి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# డా. ఓ. రవీందర్ మరణం విద్యారంగానికి, సమాజానికి తీరని లోటు..

**- 'పద్మశ్రీ' మందకృష్ణ మాదిగ**



రేగొండ,ఆగస్టు 3(పీపుల్స్ న్యూస్)

కాకతీయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఫ్యాకల్టీ--సి) గా సేవలందించిన డా. ఓ. రవీందర్ ఇటీవలికాల మరణం పట్ల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు 'పద్మశ్రీ' మందకృష్ణ మాదిగ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చిన్నకోడేపాక గ్రామంలోని దివంగత డా. ఓ. రవీందర్ సోమవారం స్వగృహానికి మందకృష్ణ మాదిగ సందర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఓదార్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, "డా. ఓ. రవీందర్ విద్యను కేవలం ఉద్యోగంగా కాకుండా సమాజ మార్పుకు శక్తివంతమైన సాధనంగా భావించి పనిచేసిన విద్యావేత్త. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సామాజిక బాధ్యతను చాటడం, పరిశోధన పట్ల ఆసక్తిని పెంచడం వంటి అంశాల్లో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. ఆయన మరణం కుటుంబ సభ్యులకే కాదు, కాకతీయ యూనివర్సిటీకి, విద్యార్థి లోకానికి, విద్యారంగానికి, సమాజానికి తీరని లోటు" అని మందకృష్ణ మాదిగ అన్నారు.ఈ కార్యక్రమంలో డా రవీందర్ ఎం ఆర్ పి ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగఎం ఆర్ పి ఎస్ నాయకులు, బొల్లి బాబు మాదిగ నోముల శ్రీనివాస్ మాదిగ దోర్నాల రాజేందర్ మాదిగ గాజుల బిక్షపతి మాదిగ బట్టు శ్రీనివాస్ మాదిగ చిరుపొంగి చంటి మాదిగ నిరపటి అశోక్ మాదిగ ఈర్ల రాంబాబు మాదిగ ఈర్ల పైడి మాదిగ వెంకన్న మాదిగ స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన బాధ్యత

- SIRలో పేరు నమోదు చేసుకోవాలని మదన్ మోహన్ పిలుపు



**బాలానగర్ ఆగస్టు 03 ( పీపుల్స్ న్యూస్)**
ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది ఓటు హక్కు అని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ దేశ ప్రజలకు అందించిన ఈ అమూల్యమైన హక్కును ప్రతి ఒక్కరూ గౌరవించి వినియోగించుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ పిలుపునిచ్చారు. బాలానగర్ డివిజన్‌లో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిసి ఆయన మాట్లాడారు. ఓటు హక్కు కేవలం ఎన్నికల్లో ఓటు వేయడానికే పరిమితం కాదని, ప్రజల భవిష్యత్తు, అభివృద్ధి, పాలనను నిర్ణయించే అత్యంత శక్తివంతమైన రాజ్యాంగ బద్ధమైన సాధనమని పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ అనేక త్యాగాలు, పోరాటాల ఫలితంగా ప్రతి భారత పౌరుడికి సమాన ఓటు హక్కు లభించిందని మదన్ మోహన్ గుర్తు చేశారు, ఆ హక్కును నిర్లక్ష్యం చేయడం రాజ్యాంగ స్ఫూర్తిని బలహీన పరచడమేనని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రభుత్వాలను ఎన్నుకునే అవకాశం ఓటు ద్వారానే లభిస్తుందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రజలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఓటర్ల జాబితాలో కొత్త పేర్ల నమోదు, వివరాల సవరణ, చిరునామా మార్పులు, అవసరమైన మార్పులకు ప్రభుత్వం ఆగస్టు 10 వరకు గడువు కల్పించిందని తెలిపారు. ఇప్పటి వరకు ఓటరుగా నమోదు కాని వారు, కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి నివాసం ఉంటున్న వారు, చిరునామా లేదా వ్యక్తిగత వివరాలు మారిన వారు ఈ అవకాశాన్ని వదులుకోకుండా వెంటనే తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఆగస్టు 10లోపు ప్రతి అర్హుడు తన ఓటు హక్కును నమోదు చేసుకుని, రాబోయే ఎన్నికల్లో తప్పకుండా ఓటు వేయాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని, ప్రతి ఓటు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్‌లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో ఒకసారి తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. "రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హ క్కును బాధ్యతాయుతంగా వినియోగించు కోవడమే డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలకు నిజమైన గౌరవం. ప్రతి పౌం ౦డు తన ఓటును నమోదు చేసుకుని ప్రజా స్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలి" అని మదన్ మోహన్ పిలుపునిచ్చారు.

# స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామ అభివృద్ధి.



**తుర్కపల్లి ,ఆగస్టు 3**
స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ రాగుల లక్ష్మీ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామంలో బాలవికాస సంస్థ ఆదర్శ గ్రామ నిర్మాణంలో భాగంగా గ్రామసభను గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలవికాస సంస్థ 4 శతాబ్దాలుగా సామాజిక అభివృద్ధి పథకాలను చేపడుతూ ,పథకాల నిర్వహణకు ముందు జననిర్మాణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, గ్రామాల్లో స్థిరమైన మార్పును అభివృద్ధిని సాధిస్తూ, కులమత ,వర్గాలకు అతీతంగా ప్రజల భాగస్వామ్యంతో పథకాలను రూపొందిస్తున్నట్టు తెలిపారు. బాల వికాస సంస్థ ఆదర్శ గ్రామ పథకం మేనేజర్ వసంత మాట్లాడుతూ ఆదర్శ గ్రామం అంటే రోడ్లు, భవనాలు, నిర్మించుకోవడం కాదని వినూత్న కార్యకలాపాలను చేపడుతూ క్రమశిక్షణతో గ్రామ ప్రజలందరూ కట్టుబాట్లు, నియమాలు ,పద్ధతులు, పెట్టుకొని వాటిని పాటిస్తూ ఊరంతా కలిసి ఒకే మాట, ఒకే బాట, ఐక్యంతో ఉంటే ఆదర్శ గ్రామం సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ధార మహేందర్ ,బాల వికాస సంస్థ కోఆర్డినేటర్ రమేష్, డెవలప్మెంట్ ఏజెంట్ కృష్ణ , ఉప సర్పంచ్ శీను,వార్డు సభ్యులు గుర్రాల ప్రశాంత్ ,నరేష్, యాదలక్ష్మి,శ్రీశైలం, శిరీష, విజయలక్ష్మి, కళ్యాణి, గ్రామస్తులు, మహిళలు యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బదల్నా జరూర్ హై -- మార్పు కావాలి' గోడపత్రిక విడుదల

- ఆగస్టు 6 నుంచి 14 వరకు పాదయాత్రలు
- సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలని పిలుపు




**బాలానగర్ ఆగస్టు 03 ( పీపుల్స్ న్యూస్)**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వాటిపై విస్తృత చైతన్యం కల్పించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో చేపట్టనున్న ఉద్యమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ కూకట్‌పల్లి మండలం శ్రీశ్రీ నగర్‌లోని సీపీఐ కార్యాలయం వద్ద సోమవారం 'పద్లావ్ జరూర్ హై -- మార్పు కావాలి' అనే నినాదంతో గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతులు, కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. ప్రజల హక్కులను పరిరక్షించేందుకు ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లేందుకు ఆగస్టు 6 నుంచి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 1న నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాలు, ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గట్టిగా ప్రశ్నించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా ఉద్యమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా విడుదల చేసిన గోడపత్రిక ద్వారా కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు రాబోయే ఉద్యమ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యమని నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ శాఖ కార్యదర్శి కే. మనోచారి, నాయకులు ఎం. దావీద్, గంగన్న, పాండు, కిష్టయ్య, ఉమాదేవి, పార్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై గోడపత్రిక విడుదల కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. 'పద్లావ్ జరూర్ హై -- మార్పు కావాలి' అనే నినాదంతో చేపట్టనున్న పాదయాత్రలు, అనంతరం నిర్వహించే 'చలో ఢిల్లీ' కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను జాతీయ స్థాయిలో ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధమైన ఒత్తిడి తీసుకురావడమే సీపీఐ లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు.

# మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ.



**తుర్కపల్లి , ఆగస్టు 03**
తుర్కపల్లి మండలం చోక్ల తండా గ్రామపంచాయతీ లో మహిళా సమైక్య భవన నిర్మాణానికి సర్పంచ్ భూక్య రాజారాం నాయక్ భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ఉపసర్పంచ్ భూక్య కిషన్, వార్డు సభ్యులు భూక్య సునీత, భూక్య స్వాతి, భూక్య రాజశేఖర్, సభావత్ సునీత, భూక్య చందర్, పిఎసిఎస్ డైరెక్టర్లు జాగిల్లపురం సతీష్ ,బానోతు వినోద్ నాయక్, పంచాయితీ కార్యదర్శి కొండయ్య, ఏపీఎం రమణ ,వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య పిక్లా, సమభావన సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# మండల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి..

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు







**రేగొండ,ఆగస్టు3(పీపుల్స్ న్యూస్)**
రేగొండ మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని రైతు వేదిక భవనంలో సోమవారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం ఎంపీడీవో యం వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల సంక్షేమ పథకాల అమలు, గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులపై నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సంబంధిత ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం లో అభివృద్ధి పనుల వేగవంతం చేసేలా దిశనిర్దేశం చేశారు.ఎలినవో ప్రభావంతో రైతులు ఆరు తడిపంటల వైపు మల్లెల అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సూచించారు. ఈ సందర్భంగా లోని నూతనంగా ఎన్నికైన సర్పంచుల తో జరిగిన మొట్టమొదటి సర్వసభ్య సమావేశంలో పలు గ్రామాల సర్పంచులు, అంతర్గతంగా ఉన్న సమస్యల ను ఎమ్మెల్యే గండ్ర దృష్టికి తీసుకువచ్చారు. ముందుగా ఆయా గ్రామాల పేర్ల ను ఎమ్మెల్యే గండ్ర అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలంలోని ప్రతి శాఖ సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించి, గ్రామ పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామ అవసరాలను గుర్తించి, సంబంధిత అధికారులు సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ కార్యాచరణ రూపొందించి గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని మండల స్థాయి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, తాసిల్దార్ కే శ్వేత, ఎంపీడీవో ఎం వెంకటేశ్వరరావు, సివిల్ సప్లై డిఎం రాములు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ హిమబిందు, వెటర్నరీ డాక్టర్లు బాలకృష్ణ,కందకట్ల అభిషేక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత,ఎం పి ఓ గూడా సురేష్ పి ఆర్ డి ఈ రవికుమార్ హౌసింగ్ ఏఈ ప్రేమలత, ట్రాన్స్కో ఏఈ రమేష్ మిషన్ భగీరథ ఏ ఈ స్వాతి సూపర్వైజర్ వెన్నెల ఇరిగేషన్ డి ఈ గిరిధర్ ఏ ఈ సురేష్ , స్థానిక వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి , ఉద్యానవన అధికారి తిరుపతి,ఎక్సైజ్ ఎస్సై రబ్బాని, ఫారెస్ట్ అధికారులు,స్థానిక సర్పంచి వారణాసి మౌనిక,మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్ రావు, సర్పంచ్ లు కొలుగూరి రాజేశ్వరరావు, కే సి రెడ్డి సబిత,అన్నారపు సువర్ణ, బానోతురవలిక వీరు నాయక్, మూలగుండ్ల లావణ్య,చల్లగురుగుల సుదర్శన్,గైకోటి రవీందర్, జమలపురం మోహన్ రావు, మొగ్రి సురేష్ ముడుతనపల్లి కుమారస్వామి,మాడిశెట్టి రవీందర్ , మీనా సురేష్, గూట్ల స్వప్న తిరుపతి, చేరి వీరన్న,గంజి అరుణ, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కట్టంగూరు మనోహర్ రెడ్డి,మేకల బిక్షపతి, కోయిల క్రాంతి, మాజీసర్పంచ్ సూదన బోయిన ఓం ప్రకాష్, మటిక సంతోష్, పున్నం రవి,గంగుల రమణారెడ్డి,ఎరబాటి రామారావు తదితర గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీ కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# టూరిస్ట్ హబ్ కోసం పటిష్ట ప్రణాళిక

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03**
మెదక్ జిల్లాను టూరిస్ట్ హబ్ గా తీర్చి దిద్దేందుకు పటిష్ఠమైన ప్రణాళికలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆర్వీ కన్సల్టెం ట్ ప్రతినిధులు నందన, టూరిజం డిఈ శ్రీశైలం, ఈడి యం.సందీప్, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహిం చారు. అంతకు ముందు ఆర్వీ కన్సల్టెంట్ ప్రతినిధులు, టూరిస్ట్ శాఖ అధికారులు మెదక్ ఖిల్లా, పోచారం




అభయారణ్యంలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అధ్యాత్మిక, చారిత్రక, పర్యావరణ ప్రదేశాలు ఉండడం జిల్లాకు ఒక వరమన్నారు. అధికారులు సమన్వయంతో జిల్లా టూరిస్ట్ హబ్ కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జనరల్ న్యూస్

# అమ్మా బైలెల్లినాదో...


**రామగుండం,ఆగస్టు 3 :-**
భక్తకోటికి సతతము ముక్తినిచ్చు
అందమున వెలుగొందెడు మందిరాలు
ఆదరాభిమానంబున సేద దీర్చు
మధుర భావనల చిలుకు మండపాలు.

పోతరాజుకు సరి పులి వేషదారులు
పుణ్య సతుల భజన పూనకాలు
దమరుక ధ్వనులును డప్పుల దరువులు
సోయగముల నొలుకు జోగినీలు.

తేనియ పెరుగు పాలతో తానమాడి
చెక్కుచెదరని జిలిబిలి చీరగట్టి
మెడను నిమ్మకాయలపేరు మెరిసి పోవ
పసుపు కుంకుమ గంధాల నొసట నద్ది.

వేప పుప్పొడి గుగ్గిళ్ళ దూపమెంచి
కూరగాయలతో సాక నారగించి
సాంప్రదాయిక తెలగాణ జాత రౌచు
రాగ రంజిత నుతులతో స్వాగతింప.

నమ్మి కొలుచు భక్తజనుల
కమ్మని బోనంబు నెత్తి గజ్జెల సడినిన్
కిమ్మీరుల పీక నులిమి
అమ్మా బైలెల్లెగాదె హైదరబాదున్.



రాకుమార.
గోదావరిఖని,పెద్దపల్లి జిల్లా
9550184758

# జిల్లాలో కాషాయ జెండా ఎగురవేయడమే మన లక్ష్యం

**- జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్**




**మెదక్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03**
బీజేపీ మాత్రమే ఓబీసీలకు పెద్దపీట వేస్తోందని జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వడ్ల జనార్ధన్ అధ్యక్షతన ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా పూర్తి కమిటీని అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీలకు ఎప్పుడూ పెద్దపీట వేస్తోందని, ఓబీసీల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి కృషి చేస్తోందని, సమాజంలో ఓబీసీలకు సముచిత గౌరవం ఇస్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన ఓబీసీ మోర్చా కార్యవర్గానికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మెదక్ జిల్లా గడ్డపై కాషాయ జెండా ఎగురవేయడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు సి. హెచ్.శ్రీనివాస్, ఈర్ల రంజిత్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం కాశీనాథ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చిన్న రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు, సాదుల అశోక్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, నల్లాల విజయ్, యం.ఎల్.ఎన్. రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, పాపన్నపేట మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి, కొల్చారం మండల అధ్యక్షుడు హరీష్ గౌడ్, జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ బిక్షపతి, నాగేష్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు లోకేష్ అల్లం మధు, అంకం శ్రీను, సర్పంచులు యాదగిరి, రమేష్, చంద్రయ్య, మరియు బీజేపీ జిల్లా పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03-** ప్రజా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్ర మ ంలో భాగంగా మెదక్ కలెక ్టరేట్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు జిల్లా నలుమూల నుంచి వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఫిర్యాదులను స్వీకరించారు. అందులో భూభారతి 14, పెన్షన్లు 7, హౌసింగ్ 6 , ఇతర 30 , మొత్తం 57 దరఖాస్తు లను స్వీకరించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలన్నారు.



# విద్యార్థులు క్రమశిక్షణతో చదువు కొని ఉన్నత లక్ష్యాలను సాధించాలి..

- భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్..







**రేగొండ,ఆగస్టు3(పీపుల్స్‌న్యూస్)**
విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలోని లింగాల ఎంజేపీ పాఠశాలను గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సందర్శించారు.పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే గండ్రకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ఆహార నాణ్యత,పరిశుభ్రత తదితర అంశాలను తెలుసుకున్నారు. విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి భోజనం రుచిగా ఉందా, మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అని అడిగి వివరాలు తెలుసుకున్నారు.తదుపరి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే గండ్ర, రోజువారీ మెనూ గురించి అడిగి తెలుసుకుంటూ పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు,విద్యా ప్రమాణాలపై అధికారులను అడిగి తెలుసుకుని,విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గండ్ర పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి డిసిఒ స్వప్న ప్రిన్సిపాల్ విజయ, ఎమ్మార్వో శ్వేత,ఎంపీడీవో యం వెంకటేశ్వర్ రావు, ఎం పి ఓ గూడ సురేష్ హౌసింగ్ ఏఈ ప్రేమలత మిషన్ భగీరథ ఏ ఈ స్వాతి సూపర్వైజర్ వెన్నెల భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య , పి.ఎ.సి.ఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు,స్థానిక సర్పంచ్ మొర్రి సురేష్ తౌడం తిరుపతి, గూట్ల స్వప్న తిరుపతి, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, పున్నం రవి,మటిక సంతోష్ సుధనబోయిన ఓం ప్రకాష్ మాజీ జెడ్పిటిసి పత్తి వినోద ప్రభాకర్ దామరంచ పల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు మొట్టె కిరణ్ పటేల్ మండల నాయకులు తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కష్టపడిన కార్యకర్తకే కాంగ్రెస్‌లో గుర్తింపు

- సీనియర్ల సేవలే పార్టీకి బలం..
- యువ నాయకులు వారి స్ఫూర్తితో ముందుకు సాగాలి
- మంత్రి సీతక్క








**ములుగు జిల్లా, ప్రతినిధి ఆగస్టు 03 (పీపుల్స్ న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు, బాధ్యతలు తప్పకుండా దక్కుతాయని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. పార్టీని కష్టకాలంలో బలోపేతం చేసిన సీనియర్ నాయకుల సేవలు చిరస్మరణీయమని, వారి అనుభవాన్ని యువ నాయకత్వం స్ఫూర్తిగా తీసుకుని ప్రజల మధ్య పనిచేయాలని పిలుపునిచ్చారు.సోమవారం కొత్తగూడ, గంగారం మండలాల్లో పర్యటించిన మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుల అభినందన సభల్లో పాల్గొన్నారు. కొత్తగూడ మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బానోత్ రూప్‌సింగ్, గంగారం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ముడిగా వీరభద్రకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా 16 సంవత్సరాల పాటు పార్టీ బలోపేతానికి విశేష సేవలందించిన మాజీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, గంగారం మండల మాజీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించి అభినందించారు.మంత్రి సీతక్కకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ ర్యాలీగా సభా వేదిక వద్దకు తీసుకువచ్చి నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పదవులు వారసత్వంగా రావని, ప్రజల కోసం, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే గుర్తింపు, బాధ్యతలు లభిస్తాయని స్పష్టం చేశారు. సీనియర్ నాయకులు పార్టీ కష్టకాలంలో అండగా నిలిచి, పార్టీని బలోపేతం చేశారని, వారి అనుభవం కాంగ్రెస్ పార్టీకి గొప్ప ఆస్తి అని కొనియాడారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన మండల అధ్యక్షులు సీనియర్ల సూచనలు, సలహాలు తీసుకుంటూ గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంరాష్ట్ర రాజకీయాలపై మంత్రి సీతక్క మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఉద్యోగాల పేరుతో యువతను ఆశపెట్టి నిరాశకు గురిచేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 75 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిందని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నుంచి గ్రామీణాభివృద్ధి వరకు ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన పార్టీ నాయకులు, సీనియర్ నాయకుల అనుభవాన్ని గౌరవిస్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సీతక్క సూచించారు. రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా నిర్మించేందుకు ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, సర్పంచులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంగళవారం,
ఆగస్టు 04, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# వైద్య కళాశాల, యంగ్ ఇండియా స్కూల్ పనులు వేగవంతం చేయాలి...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు.
- వైద్య కళాశాల పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సిద్ధం చేయాలి
- హాస్టళ్లు సెప్టెంబర్‌లో, అడ్మిన్ బ్లాక్ అక్టోబర్‌లో, అన్ని పనులు డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అందుబాటులో ఉండాలి








**ఖమ్మం/ ఆగస్టు03/(పీపుల్స్ న్యూస్)** ప్రభుత్వ వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సోమవారం రఘునాథపాలెంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక (షెడ్యూల్) సిద్ధం చేయాలని సూచించారు. వైద్య కళాశాల ప్రహరీ గోడ, హాస్టల్, అంతర్గత రహదారులు పూర్తి చేయాలని, అవసరమైన నిర్మాణ పనులకు సంబంధించిన రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కు నిరంతరం ఫాలోఅప్ చేసి త్వరితగతిన ఆమోదాలు పొందాలని అధికారులను ఆదేశించారు. బాలికల హాస్టల్ నిర్మాణాన్ని సెప్టెంబర్ 1 నాటికి పూర్తి చేయాలని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహతో టెలిఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల పూర్తి కోసం అదనంగా రూ.64 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని, ప్రధానంగా విద్యుత్, మౌళిక సదుపాయాల పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని, నిధులు మంజూరైతే పూర్తి చేసి కళాశాలను ప్రారంభించే అవకాశం ఉంటుందని వివరించారు. ఖమ్మంలో ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో అప్పటిలోగా అన్ని పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. నిర్మాణ పనులకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే జిల్లా కలెక్టర్, తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వైద్య కళాశాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, వైద్య శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులంతా సమన్వయంతో ముందుకు సాగాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు





**శేరిలింగంపల్లి,ఆగస్టు 3 (పీపుల్స్ న్యూస్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులంతా సమన్వయంతో ముందుకు సాగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) అన్నారు. కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అండదండలతో,బొబ్బ నవత రెడ్డి సహకారం తో,శ్రీనివాస్ గౌడ్ , కార్తిక్ ఆధ్వర్యంలో మాదాపూర్ బీ. జే. పి మాజీ అధ్యక్షుడు మదనాచారి సోమవారం గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆయనకు కెటీఆర్ బీఆర్ఎస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇతర పార్టీలు పై వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి అనూహ్యంగా బలం పెరుగుతోందన్నారు. క్షేత్రస్థాయిలో చోటుచేసుకుంటున్న పరిణామాలతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఒక్కొక్కరుగా గులాబీ గూటికి క్యూ కడుతున్నారన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు జోరందుకున్నాయన్నారు. ఈ చేరికల కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ నాయకులు లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, అభినంద్,తదితరులు పాల్గొన్నారు.


# ప్రచార జాతను జయప్రదం చేయాలి. కల్లెం కృష్ణ.

**తుర్కపల్లి,ఆగస్టు 3** కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 6 నుండి 14వ తేదీ వరకు జరిగే ప్రచార జాతరను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లెం కృష్ణ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల కేంద్రంలో నాగపురి నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో గోరంగా విఫలమయిందని అన్నారు. దేశంలో పెట్రోల్ ,డీజిల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచి దాని వలన నిత్యవసర ధరలు అధికంగా పెరగడం వలన పేదలు, మధ్యతరగతి కుటుంబాలు కొనుక్కొని తినని పరిస్థితులు ఏర్పడ్డాయని విద్యా ఆరోగ్యం ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్నాయని, వీటిని పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తేవాలని, రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర కోసం చట్టబద్రత కల్పించాలని, చదువుకున్న ప్రతి యువకుడికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మహిళా రిజర్వేషన్ల బిల్లు తక్షణమే అమలు చేసి రాబోవు నటువంటి సార్వత్రిక ఎన్నికల్లో మహిళలు పోటీ చేసే విధంగా చట్టం తీసుకురావాలని, బ్యాలెట్ పేపర్ పద్ధతి లోనే ఎన్నికలు పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య ,సిపిఐ మాజీ మండల కార్యదర్శి కలకుంట్ల సత్యనారాయణ ,బొట్టు భూమయ్య, దాసరి బాలయ్య, ధోనికని మల్లయ్య ,సిల్వేరు స్వరూప ,కసిరి బోయిన బక్కయ్య, ఆకుల బాలకృష్ణ, నాగపురి నరసింహ, పాల్గొన్నారు

# సిద్దిపేట జిల్లా పూసల చైతన్య వేదికకు నూతన సారథ్యం.

- అధ్యక్షుడిగా తుపాకుల దుర్గేశం.
- ప్రధాన కార్యదర్శిగా ముద్రకోళ్ల యాదగిరి.
- సహా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.





**సిద్దిపేట ఆగష్టు 3**
సిద్దిపేట జిల్లా పూసల చైతన్య వేదిక నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పూసల చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పన్నీరు నాగేశ్వర్ రావు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా తుపాకుల దుర్గేశం, ప్రధాన కార్యదర్శిగా ముద్రకోళ్ల యాదగిరి, కోశాధికారిగా గుంటుపల్లి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోనేటి సంతోష్, గౌరవ అధ్యక్షుడిగా గుంటుపల్లి శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దుర్గేశం,ప్రధాన కార్యదర్శి యాదగిరి లు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పూసల సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు సభ్యుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సామాజిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అందరి సహకారంతో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

# బాలల సమస్యలకు బాలసభే వేదిక: సర్పంచ్ మద్దెల వనజ స్వామి.





**దౌల్తాబాద్, ఆగస్టు 3**
దౌల్తాబాద్ మండలంలోని గొడుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి అధ్యక్షతన బాలసభ నిర్వహించారు. బాలల కోసం బాలలే నిర్వహించుకునే ఈ సభలో విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మద్దెల వనజ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల, పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావం పెంపొందించేందుకు బాలసభలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, ప్రధానోపాధ్యాయులు బాల్‌రెడ్డి, వార్డు సభ్యులు దుర్గని నర్సింలు, అంగన్‌వాడీ టీచర్ రేఖ నాగరాణి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వాచ్మెన్ కుటుంబానికి ఆర్థిక చేయూత



**వలిగొండ ఆగస్టు 3** వలిగొండలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గత మూడు సంవత్సరములుగా వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్న కట్టంగూరి నర్సయ్య గౌడ్ ఇటీవల అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ మరియు ఉపాధ్యాయ బృందం మానవతావాద దృక్పథంతో స్పందించి సోమవారం జరిగిన దశదిన కర్మలో పాల్గొని ,నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి తమవంతుగా ఇరవై ఒక్క వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలేపాక నాగేందర్ ,కే సైదా రెడ్డి ,ఐ గోపి ,ఏ శ్రీనివాస్ ,జె విజయనిర్మల ,కే వెంకటేశ్వర్లు ,పి స్వామి, కె నవీన్ కుమార్ ,సిహెచ్ కవిత ,ఆర్ శివాజీ ,ఏ చంద్రకళ ,ఎం మల్లేశం, కే లక్ష్మి, ఇ. వెంకటేశం ,గులాం జిలాని ,ఎస్ లింగయ్య ,జీ స్వామి రాజ్ ,ఎం శారద బి రవీందర్ ,ఎం డి . అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కలలో స్వామివారి సాక్షాత్కారం- శ్రీనివాస మంగాపురంలో సాక్షాత్కార వైభవోత్సవాలు ఎందుకు నిర్వహిస్తారో తెలుసా?



శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అతి ప్రాచీన ఉత్సవమైన సాక్షాత్కార వైభవోత్సవాలు జులై 17 నుంచి జూలై 19 వరకు వైభవంగా జరగనున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి విశేష పూజలు, స్నపన తిరుమంజనం, వివిధ వాహన సేవలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అసలు సాక్షాత్కార వైభవోత్సవాలు అంటే ఏంటి, ఈ ఉత్సవాల విశిష్టత ఏంటి అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### సాక్షాత్కార వైభవోత్సవాలు అంటే ఏమిటి?

పూర్వం ఒక అర్చకుడి కలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారు సాక్షాత్కరించి, ఆలయ పరిసరాలను శుభ్రం చేసి పూజలు నిర్వహించాల్సిందిగా ఆదేశించినట్లు స్థల పురాణం చెబుతుంది. స్వామివారు సాక్షాత్కరించిన ఆ పవిత్రమైన రోజును పురస్కరించుకుని ఏటా ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

### సాక్షాత్కార వైభవోత్సవాలు ఎప్పుడు?

జూలై 17, శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే సాక్షాత్కార వైభవోత్సవాలు జూలై 19, ఆదివారంతో ముగియనున్నాయి. ఈ సందర్భంగా స్వామివారికి ఏ రోజు ఎలాంటి సేవలు, ఉత్సవాలు జరగనున్నాయి చూద్దాం. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంతో తొలి రోజు కార్యక్రమాలు ప్రారంభంశ్రీనివాస మంగాపురంలో మూడు రోజుల పాటు జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలలో భాగంగా జులై 14, మంగళవారం వేకువజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం జరుగుతుంది. తిరిగి మధ్యాహ్నం 12.30 నుంచి భక్తులను యధావిధిగా దర్శనానికి అనుమతిస్తారు.జూలై 20వ తేదీ ఉదయం తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర జరుగుతుంది. ఉదయం 7 నుంచి 11 గంటల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య పార్వేట ఉత్సవం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆస్థానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస మంగాపురం క్షేత్రం గురించి కొన్ని ముఖ్య విషయాలు ప్రస్తావించుకుందాం.

### బుగ్గన చుక్కతో నిత్యపెళ్లికొడుకుగా

సహజంగానే శ్రీ వేంకటేశ్వరస్వామి మహా సౌందర్యవంతుడు. మనోహరమైన ఆయన మూలమూర్తిని చూడగానే మనసు పులకించి పోతుంటుంది. శ్రీనివాసుడు అలంకారప్రియుడు కావడం వల్ల, వివిధ రకాల పూలమాలికలతోను అనేక రకాల ఆభరణాలతోను కనువిందు చేస్తుంటాడు. ఇక పూలమాలికలు ఆభరణాలతో పాటు బుగ్గన చుక్క గల వేంకటేశ్వరుడు ఒక్క శ్రీనివాస మంగాపురంలోనే దర్శనమిస్తూ ఉంటాడు.

### పురాణ ప్రాశస్త్యం

చారిత్రక నేపథ్యం గల శ్రీనివాస మంగాపురం క్షేత్రం తిరుపతి సమీపంలో విలసిల్లుతోంది. కొత్త పెళ్లి కొడుకుగా ఆ వైకుంఠనాథుడిని దర్శించి తరించి పోయే మహద్భాగ్యం భక్తులకు ఒక్క ఈ క్షేత్రంలోనే కలుగుతుంది. ఇక కొత్త పెళ్లి కూతురైన అమ్మవారు ఆయన వక్షస్థలంలోనే కొలువై మురిసిపోతుంటుంది. అమ్మవారికి చీరసారెలు పెట్టి, ఇక్కడి నుంచే పుట్టింటి వారు తిరుమలకు సాగనంపినట్టు తెలుస్తోంది. అందుకే ఈ క్షేత్ర సందర్శనకు వచ్చిన వారు ఇక్కడి పవిత్రమైన నేలను కళ్లకు అద్దుకుని పులకించిపోతారు.

### సుందరమూర్తి

వేంకటేశ్వరస్వామి ఎంతటి అందగాడు అనే విషయం శ్రీనివాసమంగాపురంలో మూలమూర్తిని చూస్తే తెలుస్తుంది. ప్రశాంతమైన వాతావరణంలో అలరారుతోన్న ఈ క్షేత్రంలో గర్భాలయం నిండుగా నిలువెత్తు రూపంలో కనిపించే ఈ స్వామివారిని దర్శించడం మరపురాని అనుభూతి. ఆలయ ప్రాంగణంలో విశాలమైన పుష్కరిణి, స్వామివారిని ఊరేగించే రథం కనిపిస్తుంటాయి. ఇక ఎత్తయిన రాజగోపురం, పొడవైన ప్రాకారాలు, ప్రాకార మంటపాలు ఆలయ వైభవాన్ని ఉంటాయి.

### స్థలపురాణం

ఆలయ నిర్మాణం స్వామి వారి పట్ల ఆనాటి రాజులకు గల భక్తి శ్రద్ధలకు నిదర్శనంగా కనిపిస్తూ ఉంటుంది. స్వామివారు అమ్మవారిని వివాహం చేసుకుని తిరుమల కొండకు వెళుతూ ఇక్కడ కొంతకాలం పాటు విడిది చేసినట్టుగా స్థలపురాణం చెబుతోంది. ఆ సమయంలో ఇంద్రాది దేవతలు మహర్షులు ఈ క్షేత్రానికి వచ్చి శ్రీనివాసుని సేవించుకునేవారంట! ఆ తరువాత శ్రీవారు అమ్మవారిని వెంటబెట్టుకుని తిరుమల కొండపైకి చేరుకున్నాడు.

### నూతన దంపతులు దర్శించాల్సిన క్షేత్రం

శ్రీనివాసుడు, పద్మావతి దేవి నూతన దంపతులుగా విడిది చేసినందున ఆనాటి నుంచి ఈనాటి వరకూ నూతన దంపతులు ముందుగా ఈ క్షేత్రానికి వచ్చి ఇక్కడి వేంకటేశ్వరుడిని అలమేలుమంగమ్మను దర్శించి వారి ఆశీర్వాదాన్ని పొందుతుంటారు. ఆ తరువాతనే తిరుమల కొండపైకి చేరుకుంటూ ఉంటారు. ఈ విధంగా చేయడం వలన సంతాన సౌభాగ్యాలతో, సుఖ సంతోషాలతో వైవాహిక జీవితం సాగిపోతుందని భక్తుల విశ్వాసం.మనం కూడా శ్రీనివాస మంగాపురంలో జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలను తిలకించడానికి తరలి వెళ్దాం. శ్రీనివాసుని సకల శుభాలు పొందుదాం.

# ఈ ఆలయంలో మీ ప్రశ్న నిజమైతే 'శిల' తిరుగుతుంది! - 'శివాజీ' యుద్దానికి వెళ్లేముందు ఇక్కడికి వచ్చేవారట!





భారతదేశంలో ఎన్నో సుప్రసిద్ధ దేవాలయాలు ఉన్నాయి. ప్రాంతం, చరిత్ర, రూపం, పూజించే విధానాన్ని బట్టి ఒక్కో ఆలయానికి ఒక్కో ప్రాముఖ్యత ఉంది. అలాగే, ఓ భక్తురాలి అక్రందనను విని అవతరించిన అమ్మవారి టెంపుల్ ఒకటి ఉంది. అదే, "తుల్జాపూర్ భవానీ దేవాలయం". మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ కుటుంబానికి ఇలవేల్పుగానూ ఈ శక్తిస్వరూపిణి పూజలు అందుకున్నారు. అంతేకాదు, సంవత్సరంలో మూడుసార్లు గర్భాలయాన్ని వీడి, భక్తుల చెంతకు చేరి అనుగ్రహించే జగజ్జనని. త్వరితగతిన కోర్కెలను నెరవేర్చే కల్పవల్లి ఈ తుల్జాపూర్ భవానీ. మరి, ఈ మహిమాన్విత క్షేత్రం ఎక్కడ ఉంది? ఆలయ చరిత్ర, ఎలా చేరుకోవాలి? వంటి వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.మహారాష్ట్ర, ఉస్మానాబాద్ జిల్లాలోని తుల్జాపూర్?లో ఈ మహిమాన్విత క్షేత్రం ఉంది. యమునాచల శిఖరంపైన, మందాకినీ నది ఒడ్డున వెలసిన తుల్జాపూర్ భవానీ దేవాలయం రాజులకోటను తలపిస్తుంది. పన్నెండో శతాబ్దం నుంచీ ఉన్న ఈ ఆలయానికి దేశవిదేశాల నుంచి భక్తులు వచ్చి, అమ్మవారిని పూజిస్తుంటారు. ఛత్రపతి శివాజీ కుటుంబం తమ ఇలవేల్పుగా కొలిచిన ఈ దేవతను భక్తిశ్రద్ధలతో పూజిస్తే మనసులోని కోర్కెలు నెరవేరతాయని ఓ విశ్వాసం. అంతేకాదు, ఓ భక్తురాలిని అనుగ్రహించేందుకు అమ్మవారు ఇక్కడ అవతరించి, స్వయంభువుగా కొలువుదీరిందని పురాణాలు చెబుతున్నాయి.

స్థలపురాణం ఏం చెబుతుందంటే?

స్కందపురాణం ప్రకారం, అమ్మవారు మహిషాసురుడిని సంహరించేందుకు భవానీగా అవతరించిందట. అలా ప్రకటితమైన భవానీమాత, ఓ భక్తురాలి అక్రందనను విని ఆమెను కరుణించేందుకు ఈ ప్రాంతంలో అవతరించి, స్వయంభువుగా ఇక్కడే ఉండిపోయిందనేది కథ. ఈ ప్రాంతంలో ఒకప్పుడు అనుభూతి అనే సాధ్వి ఉండేది. భర్త మరణించడంతో నిస్సహాయస్థితిలో కన్నబిడ్డను ఒడిలో ఉంచుకుని ఒంటరిగా ఈ యమునాచల శిఖరంపైన కూర్చుని ఎప్పుడూ అమ్మవారి ధ్యానంలో గడిపేదట. కొద్దిరోజులకు ఓ అసురుడు ఆమెను మోహించి, తపస్సుకు ఆటంకం కలిగించడానికి ప్రయత్నించాడట. అప్పుడు ఆ సాధ్వి నిస్సహాయంగా ఏడుస్తూ గట్టిగా కేకపెట్టిందట. అది విన్న జగజ్జనని ఈ శిఖరంపైన సాక్షాత్కారించి, ఆ అసురుడిని అంతమొందించిందట. తర్వాత భక్తురాలి కోరికమేరకు యమునాచల శిఖరంపైనే ఉండిపోయిందట. అనంతరం కొన్ని రోజులకు ఈ ప్రాంతాన్ని పాలించిన మహామండలేశ్వర మరాదాదేవ అనే మరాఠా రాజు ఈ టెంపుల్?ను నిర్మిస్తే, తర్వాత ఛత్రపతి శివాజీ డెవలప్ చేశాడని చరిత్ర ద్వారా తెలుస్తోంది.ఈ గ్రామంలో ఏ ఇంటికీ తలుపులు ఉండవు! శనీశ్వరుడే కాపాడుతున్నాడని నమ్మే శని శింగనాపూర్ విశేషాలు ఇవేకదిలే అమ్మవారి విగ్రహం :తుల్జ అనగా త్వరిత అని అర్థం. అంటే భక్తుల కోర్కెలను త్వరితగతిన తీర్చేందుకు ఈ అమ్మవారు తరలివస్తుందని విశ్వాసం. 'తులజ, త్వరిత, తురజ' భవానీగా పిలిచే ఈ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు రెండు మహాద్వారాలు స్వాగతం చెబుతాయి. వాటిని దాటి లోపలికి రాగానే 108 పవిత్ర తీర్థాలు కలిసిన కల్లోల తీర్థం దర్శనమిస్తుంది. ఆ నీటిని శిరస్సుపైన కొద్దిగా చల్లుకుని, ఆపై గోముఖ దగ్గరలో ఉన్న గణపతిని దర్శించుకుంటారు. ఆలయ నిర్మాణాన్ని చూస్తూ గర్భగుడి వద్దకు వచ్చే భక్తులకు స్వర్ణాభరణాలతో సర్వాలంకార భూషితురాలైన భవానీదేవి అష్టభుజిగా అనుగ్రహిస్తుంది. అలాగే, దేవికి కుడివైపున అమ్మను ప్రార్థిస్తున్న సాధ్వి అనుభూతి విగ్రహాన్నీ వీక్షించొచ్చు.ఈ ఆలయంలో ఉన్న ఒక విచిత్రమైన విషయం ఏంటంటే, మూడు అడుగుల్లో కూర్చుని దర్శనమిచ్చే ఈ దేవిని ప్రతిష్ఠించకపోగా అలాగే ఉంచేశారట. దాంతో అమ్మవారి విగ్రహం కాస్త కదులుతుందని చెబుతారు ఆలయ నిర్వాహకులు. ఇక, ఈ గర్భాలయానికి సమీపంగా ఓ వెండి మంచం కూడా ఉంటుంది. భవానీదేవి అప్పుడప్పుడూ శయనించేందుకే దాన్ని ఏర్పాటు చేశారట. ఇక్కడ అమ్మవారికి ఎదురుగా మహాదేవుడూ కొలువై, పూజలు అందుకోవడాన్ని కూడా చూడొచ్చు.గర్భాలయాన్ని వీడి, భక్తుల చెంతకు!ఇంకా ఈ మహిమాన్విత తుల్జాపూర్ భవానీ దేవాలయంలో చింతామణి పేరుతో ఓ గుండ్రని శిల దర్శనమిస్తుంది. ఆ రాయి మీద చేతిని గట్టిగా అదిమిపట్టి ఏదైనా ప్రశ్న వేస్తే, జవాబు 'అవును' అయితే ఆ శిల కుడివైపు తిరుగుతుందని, 'కాదు' అయితే ఎడమవైపు తిరుగుతుందని చెబుతారు. ఒకవేళ ఆ రాయి కదలకుండా స్థిరంగా ఉన్నట్లయితే, అనుకున్న పని కాస్త ఆలస్యం కావొచ్చనడానికి సూచనట. అంతేకాదు, ఛత్రపతి శివాజీ సైతం యుద్ధానికి వెళ్లేముందు ఇక్కడకు వచ్చి చింతామణి శిలమీద చేతులు ఉంచి ప్రశ్నించడాన్ని ఓ సంప్రదాయంగా పాటించేవాడట. అలా ప్రార్థిస్తున్న టైమ్?లోనే ఓసారి అమ్మవారు ప్రత్యక్షమై, ఖడ్గాన్ని బహుమానంగా ఇచ్చిందనే కథ కూడా ప్రాచుర్యంలో ఉంది. ఇక, తుల్జాపూర్ భవానీ అమ్మవారు నిత్య పూజలను అందుకోవడంతోపాటు సంవత్సరానికి మూడుసార్లు గర్భాలయాన్ని వీడి భక్తులను అనుగ్రహించేందుకు ఆ పరాశక్తి ఊరేగింపుగా వచ్చే తీరును చూసేందుకు రెండుకళ్లూ చాలవు.ఇక్కడికిఎలా వెళ్లాలంటే?మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానీ ఆలయానికి విమానంలో వెళ్లాలనుకునే భక్తులు ముందుగా షోలాపూర్ విమానాశ్రయంలో దిగాలి. అక్కడికి సుమారు యాభై కిలోమీటర్ల దూరంలో ఉండే ఈ దేవాలయానికి వెళ్లేందుకు బస్సులు, ప్రైవేటు వాహనాలు అందుబాటులో ఉంటాయి. ఒకవేళ రైల్లో వెళ్లాలనుకుంటే షోలాపూర్ జంక్షన్‌లో

# బద్ధకాన్ని తగ్గించుకోవాలంటున్నారా?



ఉదయం అలారం మోగినప్పుడు నిద్రలేవకుండా 'ఇంకొక్క 5 నిమిషాలు' అని స్నూజ్ నొక్కడం లేదా పరీక్షలు దగ్గరపడుతున్న 'రేపు చదవచ్చులే' అని పుస్తకాన్ని పక్కన పెట్టడం లాంటివి మనలో చాలామంది చేస్తుంటారు. ఈ వాయిదా వేసే అలవాటు వల్ల సమయం వృథా అవ్వడమే కాకుండా, చివరకు మానసిక ఒత్తిడి పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇవన్నీ బద్ధకం లక్షణాలే అని చెబుతున్నారు. దీన్ని తగ్గించుకోకపోతే మనం వ్యక్తిగత జీవితం, పర్సనల్ లైఫ్ రెండూ కూడా ఇబ్బందుల్లో పడతాయని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో బద్ధకం తగ్గించుకోవడానికి ఏం చేయాలనో ఇప్పుడు తెలుసుకుందాం!

5 సెకన్ల రూల్ : ఒక పని చేయడానికి ఇంట్రెస్ట్ లేనప్పుడు, వాయిదా వేయాలని అనిపిస్తుంది. ఇలాంటప్పుడు 5 సెకన్ల రూల్ ఫాలో అవ్వామంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా మనసులో 5 అంకెలు లెక్కపెట్టమని చెబుతున్నారు. దీనివల్ల పనిచేయాలనే ఆసక్తి వస్తుందని వివరిస్తున్నారు.కొద్దికొద్దిగా పనులు చేయడం : ఈ పద్ధతిని కైజెన్ అంటారు. ఇది జపనీస్ జీవన విధానం. ఎలాగంటే, మీకు ఏదైనా పని చేయడం చాలా బద్ధకంగా ఉంటే.. ఆ పనిని ప్రతిరోజూ కచ్చితంగా ఒకే సమయానికి కేవలం ఒక్క నిమిషం పాటు మాత్రమే చేయాలట. 'ఒక్క నిమిషమే కదా' అని మన మెదడు చాలా సులభంగా ఒప్పుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. తద్వారా బద్ధకాన్ని తగ్గించుకోవచ్చంటున్నారు.

తెల్ల జుట్టుతో ఇబ్బంది పడుతున్నారా? – ఈ "ఇన్స్టంట్ హెయిర్ కేర్"తో సమస్య సాల్వ్?!

2 నిమిషాల రూల్ : ఏదైనా ఒక పని 2 నిమిషాల కంటే తక్కువ సేపులో పూర్తి అయితే ఆ పనిని వెంటనే చేయమంటున్నారు నిపుణులు. అటువంటి పనిని వాయిదా వేయవద్దట. దీనివల్ల బద్ధకం తగ్గుతుందని తెలియజేస్తున్నారు. 10 నిమిషాల టైమర్ : మీకు ఇష్టం లేని పని చేయాల్సి వచ్చినప్పుడు మీ మనసులో ఈ పనిని కేవలం 10 నిమిషాలు మాత్రమే చేస్తాను అని అనుకొని మొదలు పెట్టమని నిపుణులు సూచిస్తున్నారు. తర్వాత ఆటోమేటిక్?గా పని కంటిన్యూ అవుతుందని తెలియజేస్తున్నారు.ఇలా కూడా బద్ధకం తగ్గించుకోవచ్చుట :స్ట్రెచింగ్స్ : రోజులో అప్పుడప్పుడు స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, తద్వారా బద్ధకం తగ్గుతుందంటున్నారు.నిద్రలేచిన వెంటనే : ఉదయం నిద్రలేచిన వెంటనే పడకగదిని సర్దుకోమంటున్నారు నిపుణులు. దుప్పట్లు మడతపెట్టడం లాంటివి చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల బద్ధకం అదుపులోకి వస్తుందని సలహా ఇస్తున్నారు.

గదిని క్లీన్ చేసుకోవడం : మీ గదిని నిత్యం క్లీన్?గా ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. కేవలం మూడు నుంచి ఐదు నిమిషాల్లో గదిని క్లీన్ చేయాలని మీకు మీరే టార్గెట్ పెట్టుకోమని చెబుతున్నారు. దీనివల్ల బద్ధకం తగ్గుతుందని పేర్కొంటున్నారు.గడువు పెట్టుకోవడం : ప్రతి పనికి ఒక డెడ్?లైన్ పెట్టుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆఫీస్ వర్క్ లేదా ఇంటి పని ఫలానా టైం లోపల పూర్తి చేయాలని అనుకోవాలని సూచిస్తున్నారు. దీనివల్ల నిర్దేశించిన గడువులోపే పనిని పూర్తి చేయడం అలవాటు అవుతుందని, ఫలితంగా బద్ధకం ఎగిరిపోతుందని చెబుతున్నారు.గ్లాసు నీరు : ఉదయం నిద్రలేవగానే ఒక గ్లాసు నీరు తాగడం ఆరోగ్యానికి మంచిదని అందరికి తెలిసిందే. దీనివల్ల బద్ధకం కూడా తగ్గుతుందని వివరిస్తున్నారు. నిద్రలేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం వల్ల రోజంతా యాక్టివ్?గా ఉండొచ్చని చెబుతున్నారు. అంతేకాదు, చేసే పని ఏకాగ్రత పెరుగుతుందని వివరిస్తున్నారు.

# ఎదుటివారిని నమ్మి అన్ని విషయాలూ షేర్ చేస్తున్నారా?



ఫ్యామిలీ మెంబర్స్ తర్వాత మనం ఎక్కువగా మన బెస్ట్? ఫ్రెండ్స్?నే నమ్ముతుంటాం. ఇంకొందరైతే.. కుటుంబ సభ్యులకన్నా ఎక్కువగా మిత్రుల వద్దనే అన్నివిధాలా ఓపెన్ అయిపోతుంటారు. లైఫ్?లో జరిగే ప్రతి విషయాన్నీ నిస్సంకోచంగా వారితో షేర్ చేసుకుంటారు. అయితే, ఇది మంచి పద్ధతి కాదంటున్నారు రిలేషన్?షిప్ నిపుణులు. ఎంత నమ్మకమైన స్నేహితులైనా, కొన్ని విషయాలు వారితో పంచుకోకపోవడమే మేలని చెబుతున్నారు. ఇంతకీ ఏంటా విషయాలు? ఎందుకు పంచుకోకూడదు? ఇప్పుడో తెలుసుకుందాం!వారి గురించి నెగెటివ్?గా : ఆలుమగలన్నాక ఇద్దరి మధ్య సవాలక్ష విషయాలు ఉంటాయి. ఇవన్నీ ఫ్రెండ్స్?కు చెబుతుంటారు కొందరు. భార్యాభర్తల మధ్య అప్పుడప్పుడూ చిన్న చిన్న గొడవలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ.. కొంతమంది భాగస్వామి తమను ప్రశంసించినా, మెచ్చిన కానుకిచ్చినా, ఇద్దరి మధ్య గొడవలైనా.. ఇలా ప్రతిదీ దాచుకోకుండా తమ ఫ్రెండ్స్?తో షేరు చేసుకుంటారు. ఇలా చేయడం కరక్ట్? కాదంటున్నారు రిలేషన్?షిప్ నిపుణులు. ఎందుకంటే, ఎంత బెస్ట్ ఫ్రెండ్స్? అయినా.. మీ దంపతుల మధ్య జరిగిన విషయాలు మూడో వ్యక్తికి తెలియాల్సిన అవసరం లేదంటున్నారు. మంచి అయినా, చెడు అయినా మీ భాగస్వామి గురించి మీ ఫ్రెండ్స్?తో మరీ డీప్?గా చర్చించాల్సిన అవసరం లేదంటున్నారు. దీర్ఘకాలంలో ఇది ఇటు మీ స్నేహానికి, అటు మీ భార్యాభర్తల అనుబంధానికి రెండు రకాలుగా నష్టం కావొచ్చని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, మీ ఇద్దరి మధ్య పరిష్కారం కాని గొడవలేమైనా ఉంటే వారి సలహాలు తీసుకోవచ్చని సూచిస్తున్నారు. అంతే తప్ప మిగతా విషయాలన్నీ మీ మధ్యే ఉంచుకోవడం మంచిదని సలహా ఇస్తున్నారు.

'డబుల్ చిన్?' సమస్యకు చూయింగ్ గమ్ మేలు చేస్తుందా? – నిపుణులు చెప్తున్న సహజ చిట్కాలివే!బాధలతో భారం కావద్దు : నిత్యం మన జీవితంలో జరిగే ఎన్నో సంఘటనలు మనల్ని ఇబ్బంది పెడుతుంటాయి. ఈ క్రమంలో ఒత్తిడి, ఆందోళనలకు లోనవడం, కోపంతో చిరాకు పడడం సర్వసాధారణం. అయితే, ఇలా మనసుకు బాధ కలిగినప్పుడు మనకు ముందుగా మన స్నేహితులే గుర్తు వస్తారు. అందుకే, వెంటనే వారికి ఫోన్ చేసి మనసులోని బాధనంతా వారితో పంచుకుంటాం. అయితే, ఫ్రెండ్స్?పై మరీ ఇంతలా ఆధారపడడం కూడా మంచిది కాదంటున్నారు నిపుణులు.ఎందుకంటే, ప్రతి ఒక్కరికీ ఏదో ఒక విషయంలో బాధ కలగచ్చు.. దీనికి తోడు మీకు సంబంధించిన బాధలన్నీ వారితో పంచుకోవడం వల్ల వారి మనసు భారాన్ని పెంచిన వారవుతారని చెబుతున్నారు. అంతేకాదు, ఇలా చిన్న చిన్న విషయాలకూ వారిపై ఆధారపడడం, వారి సలహాలు కోరడం వల్ల వారి దృష్టిలో మీరు చులకనయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. కాబట్టి, కొన్ని సమస్యల్ని మీకు మీరే పరిష్కరించుకుంటే.. మీలోని అభద్రతా భావం దూరమై... ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలియజేస్తున్నారు.అలాంటి విషయాలు.. మీ మధ్యే : కొంతమంది నాలుగు గోడల మధ్య జరిగే ఈ ముద్దూ ముచ్చట్లనూ కూడా తమ బ్రెస్ట్? ఫ్రెండ్స్?తో షేర్ చేసుకుంటారు. ఈ క్రమంలో తమ భాగస్వామి బలహీనతల్నీ పంచుకునేవారు లేకపోలేదట. ఇది అస్సలు సరికాదని నిపుణులు చెబుతున్నారు. వారి ద్వారా ఇలాంటి విషయాలు ఇతరులకు తెలిస్తే మీ అనుబంధంలో సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని అంటున్నారు. ఒకవేళ లైంగిక జీవితంలో ఇబ్బందులు ఏమైనా ఉంటే.. నిపుణులు వద్దకు వెళ్లి పరిష్కరించుకోవడం మంచిదని పేర్కొంటున్నారు.

ఆ చాడీలే వద్దు : ఎంత బెస్ట్ ఫ్రెండ్స్?నా.. అప్పుడప్పుడూ వారి మధ్యా చిన్న చిన్న అపార్థాలు చోటు చేసుకుంటాయి. ఈ క్రమంలో కొంతమంది ఈ గొడవల గురించి ఇతర ఫ్రెండ్స్?తో పంచుకోవడం, వారి గురించి నెగెటివ్?గా చెప్పడం, లేనిపోని చాడీలు చెప్పడం వంటివి చేస్తుంటారు. దీనివల్ల మీ గురించి, మీ స్నేహం గురించి అవతలి వారికి వ్యతిరేక అభిప్రాయం ఏర్పడుతుందంటున్నారు నిపుణులు. అలాగే, మీ ప్రాణ స్నేహితురాలికీ మీపై ఉన్న సదభిప్రాయం దెబ్బతింటుందని చెబుతున్నారు. ఫలితంగా, మీ మధ్య స్నేహబంధమూ సన్నగిల్లుతుందని తెలియజేస్తున్నారు. ఇన్ని సమస్యలు కొని తెచ్చుకోవడం కంటే, ఓపికతో మీరిద్దరే గొడవల్ని సామరస్యంగా పరిష్కరించుకోవడం మంచిదని వివరిస్తున్నారు. తద్వారా మీ స్నేహ మరింత దృఢమవుతుందని సూచిస్తున్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

- అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం**

కొత్తగూడెం ప్రగతి మైదానంలో ఈనెల 15వ తేదీన జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లాకు ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. ప్రగతి మైదానంలో ప్రధాన వేదికను ఆకర్షణీయంగా రూపొందించడంతో పాటు ప్రోటోకాల్‌కు అనుగుణంగా ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధులు అధికారులు విశిష్ట అతిథులు మీడియా ప్రతినిధులు విద్యార్థులు ప్రజలకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రవేశ నిష్క్రమణ మార్గాలను సక్రమంగా ఏర్పాటు చేసి బ్యారికేడ్లు పార్కింగ్ సూచిక బోర్డులు తాగునీటి సదుపాయం పారిశుద్ధ్యం మొబైల్ టాయిలెట్లు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వాటర్‌ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు వేదిక విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లు సిద్ధంగా ఉంచి సౌండ్ సిస్టమ్ మైకులు లైటింగ్ ఎల్ఈడీ స్క్రీన్లు ముందస్తుగా పరీక్షించాలని సంబంధిత శాఖలకు సూచించారు. వేడుకల ప్రాంగణంలో 108 అంబులెన్స్ వైద్య బృందాలు ప్రథమ చికిత్స కేంద్రం అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని ఆరోగ్య శాఖకు ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఫైర్ టెండర్లను సిద్ధంగా ఉంచాలని పోలీసు శాఖ ట్రాఫిక్ నియంత్రణ పార్కింగ్ భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం భారత ప్రభుత్వ ప్రోటోకాల్‌కు అనుగుణంగా అత్యంత గౌరవప్రదంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని తెలిపారు. వ్యవసాయం ఉద్యానవనం పశుసంవర్ధక అటవీ వైద్యం విద్య పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమం ఆర్టీసీ తదితర శాఖలు తమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా ఆకర్షణీయమైన ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

విద్యార్థులతో దేశభక్తి గీతాలు సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు నాటికలు నిర్వహించి జాతీయ భావనను పెంపొందించేలా కార్యక్రమాలు రూపొందించాలని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసే అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ప్రశంసా పత్రాల ప్రదానం కోసం శాఖల వారీగా ఉత్తమ సేవలు అందించిన అధికారులు ఉద్యోగుల వివరాలను నిర్ణీత గడువులోపు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు తమకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి సమన్వయంతో పనిచేసి జిల్లా ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి, జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

- సింగరేణి ఏరియా జిఎం వెంకటరమణ



**భద్రాద్రి కొత్తగూడెం**

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమష్టిగా కృషి చేయాలని సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకట రమణ సూచించారు. సోమవారం ఆయన పీవీకే 5 ఇంక్లైన్ గనిని సందర్శించి ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం వెంకటరమణ మాట్లాడుతూ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఉద్యోగి సురక్షితంగా విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. గనిలో పనిచేసే ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ప్రమాద రహిత వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని అన్నారు. సింగరేణి ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అధికారులు ఉద్యోగులు ఒక జట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఉద్యోగుల సంక్షేమం పని పరిస్థితుల మెరుగుదల పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఉద్యోగుల సూచనలు సలహాలకు ప్రాధాన్యత ఇస్తూ అందరితో సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎంసి హెచ్.వెంకటరమణతో పాటు ఎస్.ఓ టు జీఎం ఎం.గోవిందరావు, ఏజెంట్ పీవీకే రామ్ భరోస్ మెహతో, ఏరియా ఇంజనీర్ రామకృష్ణ, గ్రూప్ ఇంజనీర్ గోదా వరి శ్రీనివాస్, మేనేజర్ పి.రవికిరణ్, సేఫ్టీ ఆఫీసర్ ఆర్.అనిల్ సాగర్, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ భూక్య రమేష్, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ చిలక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ

## విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం





- జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ కే.అజయ్ కుమార్
- సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్వర్యంలో 'స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్స్"కు శిక్షణ శిబిరం ప్రారంభం

**భద్రాద్రి కొత్తగూడెం**

స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని సింగరేణి జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ కే.అజయ్ కుమార్ అన్నారు. సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే స్కౌట్స్ అండ్ గైడ్ శిక్షణ శిబిరాన్ని సోమవారం సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ చిల్డ్రన్స్ పార్క్ నందు జిఎం (పర్సనల్) వెల్ఫేర్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ కే.అజయ్ కుమార్ ప్రారంభించి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ విధ్యార్థులకు దేశ భక్తి నాయకత్వ లక్షణాలు విపత్తుల సమయంలో ధైర్యముగా ముందుకు వెళ్ళి సేవ చేసే విధంగా శిక్షణ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవరచుకునేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం దోహదపడుతుందని అందుకే యువతను మరింతగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని ఇందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ శిక్షణా శిబిరంలో నేర్చుకున్న అంశాలను యూనిట్ లీడర్స్ వారి యొక్క పాఠశాలలో కళాశాలలో విధ్యార్థులకు అవగాహన కల్పించి రాష్ట్రపతి, గవర్నర్ అవార్డులు సాధించేందుకు గాను అందరూ కృషి చేయాలని ప్రస్తుత సమాజంలో మారుతున్న పరిణామాలకు స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని సింగరేణి అన్ని ఏరియాలలోని సింగరేణి పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్స్ ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ కమిషనర్ బి.శివ కేశవరావు, సీనియర్ పిఓ అండ్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ మండల శ్రీనివాస్, డివైపిఎం కే.సునీల్ కుమార్, బిఎస్‌జి కొ ఆర్డినేటర్ పి.సాయి నిరంజన్, సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సింగరేణి ఎయిడెడ్ కొత్తగూడెం, ఇల్లందు, బెల్లంపల్లి, గోలేటి, మందమర్రి, మణుగూరు, శ్రీరాంపూర్, భూపాలపల్లి, గోదావరిఖని పాఠశాలల నుండి స్కౌట్ మాస్టర్స్, రోవర్ స్కౌట్ లీడర్స్ రోవర్స్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు కే.భాస్కర్, వి.వెంకట స్వామి, ఎల్.గోపాల కృష్ణయ్య, ఎం.కొమరయ్య, మెంగని అశోక్, కే.వి.ప్రసాద్, రామస్వామి పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు

- ప్రతి దరఖాస్తును గడువులోగా పరిష్కరించాలి
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం**

ప్రజావాణి వినతుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దని ప్రతి దరఖాస్తును గడువులోగా పరిష్కరించాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ అంకిత్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి లతో కలసి స్వీకరించారు. భూ సంబంధిత వివాదాలు రెవెన్యూ అంశాలు సంక్షేమ పథకాల అమలు ఉపాధి పెన్షన్లు గృహాలు మౌలిక వసతులు సామాజిక భద్రత తదితర సమస్యలను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం కల్పించిన అత్యంత కీలక వేదిక అని అన్నారు. ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం జాప్యానికి ఎలాంటి అవకాశం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖలకు వెంటనే పంపించి గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్షణమే పరిష్కరించగల అంశాలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణతో బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం సమర్థవంతమైన కార్యాచరణ ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం వేగవంతమవుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి వినతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ పరిష్కార స్థితిని పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా స్పందించి ప్రభుత్వ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందించాలని తెలిపారు. ప్రజలు తమ వినతులతో పాటు అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత త్వరగా జరిగే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన జవాబుదారీతనంతో కూడిన పాలన అందించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో

## విద్యార్థులకు దంత వైద్య సేవలు




**భద్రాద్రి కొత్తగూడెం**

పాల్వంచ నవ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ జెడ్ పి ఉన్నత పాఠశాల జగన్నాధపురం విద్యార్థులకు నవ లిమిటెడ్ పాల్వంచ రోహిణి ఫౌండేషన్ హైదరాబాద్ వారు సంయుక్తంగా సోమవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సేవలను అందించారు. వైద్య శిబిరానికిముఖ్యఅతిథిగా జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ హాజరై ప్రసంగించారు. "ఓరల్ కేర్ ఐరన్ హెల్దీ చైల్డ్ " అనే కార్యక్రమంతో విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపటం ఇలాంటి దంత వైద్య శిబిరాన్ని నవ లిమిటెడ్ ఏర్పాటు చేయటం ఎంతో గొప్ప విషయం అని తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయ ప్రతినిధి సైదులు మాట్లాడుతూ నవ లిమిటెడ్ విద్యా శాఖకు ఏర్పాటు చేసిన టీచర్ ట్రయినింగ్ సెంటర్ ని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు స్టూడెంట్ బల్లలు డిజిటల్ పరికరములు మొబైల్ సైన్స్ ట్యూషన్లు కంప్యూటర్ టీచర్ ల నియామకం ఫర్నిచర్ అదనపు తరగతుల నిర్మాణం లాంటి "నవ" సేవలను కొనియాడారు. హెడ్ సి ఎస్ ఆర్ డి. సుధాకర్ మాట్లాడుతూ నవ లిమిటెడ్ సి ఎస్ ఆర్ కార్యక్రమాలని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామూర్తి ఎమ్ ఇ ఓ,డి.సుధాకర్ హెడ్ సి ఎస్ ఆర్, సి వి వి ఎస్ మూర్తి లైసెన్ ఆఫీసర్, యన్ ప్రసాద్ డిజి ఎమ్(కమర్షియల్), సి హెచ్. శ్రీనివాస్ మేనేజర్ సి.ఎస్ ఆర్, సి ఎస్ ఆర్ సిబ్బంది రోహిణి ఫౌండేషన్ మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాకతీయ వైభవానికి కేంద్రం పెద్దపీట వేయాలి

- పార్లమెంట్ లో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**న్యూఢిల్లీ/ వరంగల్,**

వరంగల్ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కాకతీయ వారసత్వ పరిరక్షణ, అభివృద్ధి అంశాన్ని లోక్‌సభ వేదికగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బలంగా ప్రశ్నించారు. కాకతీయుల చరిత్ర, సంస్కృతి, కళా వైభవం కేవలం తెలంగాణకే కాకుండా దేశానికి గర్వకారణమని, అలాంటి వారసత్వ సంపదకు మరింత ప్రాధాన్యం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రధానంగా వరంగల్‌కు చరిత్రక గుర్తింపుగా నిలిచిన కాకతీయ కట్టడాలు, సంప్రదాయ కళలు, చేనేత--హస్తకళలు, సాంస్కృతిక ఉత్సవాలు, పర్యాటక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గత మూడేళ్లలో ఎలాంటి చర్యలు తీసుకుందో వివరించాలని ఎంపీ డా.కడియం కావ్య కోరారు. ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సమాధానం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. తెలంగాణలో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) పరిధిలో 9 రక్షిత కట్టడాలు ఉన్నాయని, వాటిలో వరంగల్ జిల్లాకు చెందిన కాకతీయ వారసత్వ కట్టడాలు కూడా ఉన్నాయని తెలిపారు. అవసరాలు, నిధుల లభ్యత మేరకు వాటి పరిరక్షణ, నిర్వహణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి, కాకతీయ కళా సంపద, చేనేత, హస్తకళలు, సాంస్కృతిక ఉత్సవాల అభివృద్ధికి ఇంకా విస్తృత స్థాయిలో చర్యలు అవసరమని అన్నారు. హెరిటేజ్ సిటీగా వరంగల్‌కు గుర్తింపు లభించినప్పటికీ, నగరంలోని చారిత్రక కట్టడాల అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావాలని డా. కడియం కావ్య అభిప్రాయపడ్డారు. వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి వద్ద ప్రపంచ స్థాయి పర్యాటక సదుపాయాలు కల్పిస్తే వేలాది మంది దేశ, విదేశీ పర్యాటకులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రసాద్ పథకం కింద రామప్ప దేవాలయ అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించడం సానుకూల పరిణామమే అయినప్పటికీ, కాకతీయ వారసత్వానికి సంబంధించిన అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసే ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను కేంద్రం రూపొందించాలన్నారు. కాకతీయుల చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పేలా ప్రత్యేక సాంస్కృతిక, పర్యాటక ప్రాజెక్టులు చేపట్టాలని కోరారు. వరంగల్ కోట అభివృద్ధికి ఏఎస్ఐ, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మధ్య ఒప్పందం కుదరడం స్వాగతించదగ్గ విషయమని, అయితే పనులు కాగితాలకే పరిమితం కాకుండా త్వరితగతిన పూర్త య్యేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఎయిర్పోర్ట్ ప్రారంభ ప్రస్థానంలో కలెక్టర్ కీలక పాత్ర

**- కలెక్టర్ రామ సుందర్ రెడ్డి గారికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు అభినందనలు**





విజయనగరం, ఆగస్టు 3,

శ్రీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభ ప్రస్థానంలో కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి గారు కీలకపాత్ర పోషించారని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ గారి కార్యాలయం నందు కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి గారిని కలసి శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ గారి విమానాశ్రయ ప్రారంభం షెడ్యూల్ విడుదలైన నాటి నుండి పగడ్బందీగా ఏర్పాట్లు చేయడం, కృత నిశ్చయంతో విధులు నిర్వహించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు, యువ నాయకులు నారా లోకేష్ గారి సారథ్యంలో, ప్రత్యేక పరిశీలకులు, మంత్రుల సూచనలు పాటించి అన్ని శాఖల అధికారులను సమన్వయం చేయటంతోనే ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ప్రారంభ కార్యక్రమాన్ని పూర్తి చేయగలిగామని ప్రశంసించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులకు, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు అభినందనలు తెలిపారు.

# విమానాశ్రయ నిబంధనల మేరకే వైజాగ్ పేరు

**- ప్రజల్లో అపోహలు తొలగించాలి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు పిలుపు**



విజయనగరం, ఆగస్టు 3,

శ్రీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి విమానాశ్రయ నిబంధనలు మేరకే వైజాగ్ పేరు పేర్కొనడం జరుగుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో పలు విషయాలను మంత్రిగారు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ సివిల్ ఏవియేషన్ అథారిటీ సూచనల మేరకు భోగాపురం అని కాకుండా వైజాగ్ పేరు పలకటం జరుగుతుందనీ, పేరుపై అపోహలను మీడియా మిత్రులు తొలగించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. మనకు సమీపంలో ఉన్న శంషాబాద్ ఎయిర్పోర్ట్ విషయానికి వస్తే రంగారెడ్డి జిల్లాలో ఉన్నప్పటికీ హైదరాబాద్ లేదా శంషాబాద్ విమానాశ్రయం అని పేర్కొనడాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. రెవెన్యూ పరంగా విజయనగరం జిల్లాలో భోగాపురం విమానాశ్రయం ఉన్నప్పటికీ వైజాగ్ అని పిలవడంలో తప్పులేదని నిబంధనల మేరకే వైజాగ్ పేరు ప్రస్తావించడం జరుగుతుందని గమనించాలన్నారు. భోగాపురం విమానాశ్రయంలో ఇప్పటికే 70% స్థానికులకే బ్లూ కాలర్ జాబులు ఇవ్వటం జరిగిందని, వైట్ కాలర్ జాబులకు కావలసిన అర్హత, అనుభవంతో పాటు నేర్పరితనం కోసం వేరే వారిని నియమించడం జరుగుతుందనీ, ఉద్యోగ విషయాలలో కూడా అపోహలు వద్దని మరొక్కసారి జీఎంఆర్ సంస్థతో మాట్లాడటం జరుగుతుందన్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సూపర్ సక్సెస్ కావడంలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికి కూడా ప్రత్యేకించి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. జిల్లా అధికారి స్థాయి నుండి గ్రామస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరు చాలా బాధ్యతతో పనిచేయడంతో పాటు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కూడా ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. మన ప్రాంతానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ గారికి అపూర్వ స్వాగతం పలకాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన పిలుపుమేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా మీడియా మిత్రులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని విభాగాలలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడంతోనే ఎయిర్పోర్ట్ ప్రారంభం కార్యక్రమంలో ఎటువంటి లోపాలు జరగకుండా ప్రధాని మోడీ గారి సభ సక్సెస్ కావడం చాలా సంతోషాన్ని కలిగిస్తుందన్నారు భోగాపురం విమానాశ్రయం రానున్న రోజులలో ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే గ్రోత్ ఇంజిన్ కావటం ఖాయమని మంత్రి పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, ప్రజల్లో ఉన్న అపోహలను మీడియా మిత్రులు తొలగించాలన్నారు.

# ఫొటోగ్రఫీ పోటీల్లో భాగస్వాములుకండి


- ఎంట్రీలకు ఈ నెల 5వ తేదీ గడువు
- మూడు విభాగాల్లో ప్రపంచ ఫొటోగ్రఫీ డే పోటీలు
- ఔత్సాహికులు పోటీలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లా/విజయవాడతేదీ: ఆగస్టు 03, 2026

ఈ నెల 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో పురస్కారాలు ప్రదానం చేయనున్నామని, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు ఈ నెల 5వ తేదీ సాయంత్రం 6 గంటలులోగా ఎంట్రీలు సమర్పించాలని, గడువు పొడిగింపు ఉండదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ఫొటో జర్నలిస్టులు, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు, స్టూడియో ఫొటోగ్రాఫర్లు పోటీల్లో పాల్గొనవచ్చునన్నారు. మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నామని. మొదటి విభాగంలో జిల్లాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ వారసత్వం, పర్యాటకం, సంస్కృతి అంశాల్లో ఫొటో ఎంట్రీలు పంపొచ్చన్నారు. రెండో విభాగంలో యువత, పీ4, ఆర్థికాభివృద్ధి-సంక్షేమం అంశాలు, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో పోటీ ఉంటుందన్నారు. ప్రతి విభాగంలో ప్రథమ బహుమతి గా రూ. 10 వేలు,ద్వితీయ బహుమతి కింద రూ. 7 వేలు తృతీయ బహుమతి గా రూ. 4 వేలు నగదు బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక నగదు బహుమతులు అందించనున్నట్లు వివరించారు. ఒక ఫొటోగ్రాఫర్ ఒక విభాగం నుంచి మూడు ఫొటోలు, అదేవిధంగా మొత్తం మూడు విభాగాల నుంచి తొమ్మిది ఫొటోలు పంపవచ్చన్నారు. 2025, జూన్ 12 నుంచి 2026, జులై 31 మధ్య తీసిన ఫొటోలై ఉండాలని.. ఫొటో సైజు 12×10 ఉండాలని, ఫొటోలు ఎన్టీఆర్ జిల్లాలో మాత్రమే తీసి, పబ్లిసిటీకి మాత్రమే ఉపయోగించేవిగా ఉండాలని వివరించారు. వాటర్ మార్క్, మార్ఫింగ్ వంటి వాటిని అనుమతించడం జరగదని.. ఉత్తమ ఫొటోల ఎంపిక విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయమని తెలిపారు.ఒరిజినల్ ఫొటో ఎంట్రీలను డీపీఆర్వో కార్యాలయం, స్టేట్ గెస్ట్ హౌస్, విజయవాడ-520002 చిరునామాకు నేరుగా లేదా పోస్టల్ ద్వారా సమర్పించవచ్చన్నారు. ఇతర వివరాలకు కె.రవి, డివిజనల్ పీఆర్వో (9010156550)ను సంప్రదించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# ఇండియా స్కిల్స్ పోటీలకు సిద్ధం కండి..!

- ఇండియా స్కిల్స్ పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలి
- 63 నైపుణ్యాల విభాగాల్లో ప్రతిభ చాటుకునే సువర్ణావకాశం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రెస్ నోట్

శిక్షణ... సంక్షేమం!

ఇది లక్ష్యం...

నిర్వహించనున్న కోర్సులు

అర్హతలు...

నైపుణ్యాలుంటేనే పరిశ్రమల్లో కొలువులు

సందేహాలు అవసరం లేదు...






ఎన్టీఆర్ జిల్లా-విజయవాడతేదీ: ఆగస్టు 03, 2026

దేశవ్యాప్తంగా యువతలో నైపుణ్యాలను వెలికితీసి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటేందుకు ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ ఒక గొప్ప వేదికగా నిలుస్తోందని.. ఈ పోటీల్లో యువత పెద్దసంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ (2026--27) పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో తప్పనిసరిగా పాల్గొని తమ ప్రతిభను జాతీయ స్థాయిలో చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో మొత్తం 63 విభిన్న నైపుణ్య విభాగాల్లో విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. నైపుణ్యాలే ఉపాధికి, స్వయం ఉపాధికి, ప్రపంచ స్థాయి అవకాశాలకు పునాదిగా నిలుస్తాయని పేర్కొన్న కలెక్టర్, యువత తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఈ పోటీలు అత్యుత్తమ అవకాశమన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు తమ విద్యార్థులకు ఈ సమాచారాన్ని విస్తృతంగా తెలియజేసి, ఎక్కువ సంఖ్యలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనర సింహం, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, డా. కొల్లేటి రమేష్, డా. జె.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెన్సింగ్ తొలగించిన కబ్జాదారులపై కేసు పెట్టాలి

**- ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు**




కుత్బుల్లాపూర్,: సర్వే నెంబర్ 23 పేట్ బషీర్ బాద్ లో విలువైన రెండు ఎకరాల స్థలానికి రెవెన్యూ అధికారులు జూన్ నెలలో ఫెన్సింగ్ వేస్తే ఫెన్సింగ్ ని తొలగించి కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మరియు ప్రభుత్వ భూమికి మళ్లీ ఫెన్సింగ్ వేసి రక్షించి ప్రజా అవసరాలకు కేటాయించాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడమైనది. ఈ ప్రభుత్వ భూమిని గతంలో కేటాయించిన విధంగా డీసీపీ కార్యాలయానికి వాడుకునే విధంగా చూడాలని లేనియెడల ప్రజా అవసరాల కోసం కేటాయించి కాపాడాలని ఈ సందర్భంగా ఆకులు సతీష్ కోరారు. ఈరోజు కుత్బుల్లాపూర్ అధికారులు ప్రభుత్వ భూమిని ప్రైవేటు బిల్డర్ వాడుకోకుండా కందకాలు తవ్వడం జరిగింది. ఇప్పటివరకు పోలీసులకి ఫిర్యాదు చేయనట్టు సమాచారం, తక్షణమే ఫెన్సింగ్ మరియు బోర్డు తొలగించి కబ్జాకు ప్రయత్నించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయండి అని కోరారు.

# మహిళా సంఘాల సంతకాల ఫోర్జరీ

**- రూ.21 లక్షల రుణం తీసుకున్న విఓఏ**

**- కలెక్టర్‌కు మహిళల ఫిర్యాదు**

టేక్మాల్, నవతరం: మెదక్ జిల్లా టేక్మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్‌ను ప్రజావాణి కార్యక్రమంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. తమకు తెలియకుండా మహిళా సంఘాల సభ్యుల సంతకాలను ఫోర్జరీ చేసి, శ్రీనిధి ద్వారా రూ.21 లక్షల రుణం తీసుకున్నారని గ్రామ విఓఏ ఆంజనేయులుపై వారు ఫిర్యాదులో ఆరోపించారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళలు కలెక్టర్‌ను కోరారు. తమ పేర్లపై తీసుకున్న రుణాల కారణంగా తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదును స్వీకరించిన కలెక్టర్ ప్రతిమ సింగ్ సంబంధిత అధికారులతో విచారణ జరిపించి, వాస్తవాలను నిర్ధారించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం. మహిళల ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, సంబంధిత అధికారుల విచారణ అనంతరం పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం

# అవయవ దానంపై అవగాహన - కిమ్స్ ఆధ్వర్యంలో 'అంగదాన్ జీవన్ సంజీవని అభియాన్' కార్యక్రమం



హైదరాబాద్: అవయవ దానం చేయడం ద్వారా ఒక వ్యక్తి మరణానంతరం కూడా పలువురికి జీవం ప్రసాదించగలమని పలువురు వక్తలు పేర్కొన్నారు. సమాజంలో అవయవ దానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు విస్తృత అవగాహన అవసరమని చెప్పారు. జాతీయ స్థాయి అవయవ దాన అవగాహన కార్యక్రమం 'అంగదాన్ జీవన్ సంజీవని అభియాన్?'లో భాగంగా కిమ్స్? కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఛైర్మన్ అండ్? మేనేజింగ్ డైరెక్టర్ డా. బి. భాస్కరరావు పాల్గొన్నారు. కిమ్స్ హాస్పిటల్స్, నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్), కిమ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్?లో ఈ కార్యక్రమం జరిగింది. “అవయవ దానం -- ప్రాణదానం చేయండి, మానవత్వపు వారసత్వాన్ని నిలబెట్టండి” అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.మానవతా సేవలో అత్యున్నతమైన కార్యం : అవయవ దానం అనేది మానవతా సేవలో అత్యున్నతమైన కార్యమని కిమ్స్ మెడికల్ ఎడ్యూకేషన్ (అకాడెమిక్స్) డైరెక్టర్ డా. ఎస్. మణిమాల రావు పేర్కొన్నారు. సమాజంలో ప్రతి కుటుంబం ఈ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. మరణానంతరం అవయవ దానం చేయాలనే సంకల్పం ఎన్నో కుటుంబాలకు కొత్త ఆశను ఇస్తుందని చెప్పారు.ఎనిమిది మందికి ప్రాణదానం : గుండె, ఊపిరితిత్తుల మార్పిడి నిపుణుడు డా. సందీప్ అట్టావర్ మాట్లాడుతూ బ్రెయిన్ డెత్ అనంతరం జరిగే అవయవ దానం ద్వారా గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు వంటి కీలక అవయవాలను అవసరమైన రోగులకు మార్పిడి చేసి ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. ఒక అవయవ దాత ఎనిమిది మందికి ప్రాణదానం చేయడంతో పాటు 50 మందికి పైగా జీవన నాణ్యతను మెరుగుపరచగలడని స్పష్టం చేశారు.విద్యాసంస్థలు ముందుకు రావాలి : ఇప్పుడిప్పుడే ప్రజల్లో అవయవాల మార్పిడిపై అవగాహ వస్తోందని కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ డాక్టర్. సహారియా, డాక్టర్. ఉమ మహేశ్వరరావులు అన్నారు. వీటిపై ఇంకా మరింతగా అవగాహన రావాలని చెప్పారు. అవయవాల మార్పిడితో జీవన నాణ్యత పెరుగుతుందన్నారు. యువతలో అవయవ దానంపై సానుకూల దృక్పథం పెంపొందించేందుకు విద్యాసంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కుటుంబ సభ్యులకు సత్కారం : కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ సీఓఓ డా. సౌరబ్ లాల్ మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు సమాజంలో అవయవ దాన సందేశాన్ని తీసుకెళ్లే రాయబారులుగా పనిచేయాలని సూచించారు. ఆర్గాన్ డోనేషన్, కెడవార్ ట్రాన్స్ ప్లాంట్ సర్వీస్ ప్రెసిడెంట్ కె. మంగాదేవి ఆధ్వర్యంలో అవయవదానం చేసిన వారికి, ఆయా కుటుంబ సభ్యులకు సత్కారం చేశారు.వైద్య ప్రక్రియలపై నిపుణులు అవగాహన : ఈ కార్యక్రమంలో అవయవ దాన ప్రాముఖ్యత, దాత నమోదు విధానం, బ్రెయిన్ డెత్ అనంతరం అనుసరించే వైద్య ప్రక్రియలపై నిపుణులు అవగాహన కల్పించారు. విద్యార్థులు అవయవ దాన ప్రతిజ్ఞ చేసి అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు డా. హారిణి చెబ్రోలు, అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా నిర్వాహకులు మాట్లాడుతూ “అవయవ దానం మహాదానం, ఒక నిర్ణయం ఎన్నో ప్రాణాలను కాపాడగలదు” అనే సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేయాలని కోరారు.

# సిద్దిపేట జిల్లా పూసల చైతన్య వేదికకు నూతన సారథ్యం.

- అధ్యక్షుడిగా తుపాకుల దుర్గేశం.
- ప్రధాన కార్యదర్శిగా ముద్రకోళ్ల యాదగిరి.
- సహా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.





**సిద్దిపేట ఆగస్టు 3**
సిద్దిపేట జిల్లా పూసల చైతన్య వేదిక నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పూసల చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పన్నీరు నాగేశ్వర్ రావు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా తుపాకుల దుర్గేశం, ప్రధాన కార్యదర్శిగా ముద్రకోళ్ల యాదగిరి, కోశాధికారిగా గుంటుపల్లి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోనేటి సంతోష్, గౌరవ అధ్యక్షుడిగా గుంటుపల్లి శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దుర్గేశం,ప్రధాన కార్యదర్శి యాదగిరి లు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పూసల సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు సభ్యుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సామాజిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అందరి సహకారంతో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- పీజీఆర్ఎస్‌లో 189 వినతుల స్వీకరణ
- పెండింగ్ అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి
- ప్రతి అర్జీదారుతో మాట్లాడిన తర్వాతే నివేదికలు ఇవ్వాలి
- భూ, సర్వే సమస్యలు, ఎరువుల పంపిణీ, ఫార్మ్ పాండ్స్ పనులపై జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ ఆదేశాలు





**విజయవాడ: ఆగస్టు 03,2026.**
ప్రజల సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ పేర్కొన్నారు. విజయవాడ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 189 వినతులు నమోదు కాగా, అందులో అత్యధికంగా 78 వినతులు రెవెన్యూ శాఖకు సంబంధించినవని తెలిపారు. ప్రజల నుండి అందిన ప్రతి వినతిని నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను ప్రత్యేక ప్రాధాన్యతతో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యలపై స్పందన వేగవంతమైతేనే ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందని అన్నారు. జిల్లాలో భూ వివాదాలు, సర్వే సమస్యలు, రెవెన్యూ అంశాలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నందున సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ పోర్టల్‌ను నిరంతరం పరిశీలిస్తూ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ 1100 టోల్ ఫ్రీ సేవ ద్వారా అందుతున్న ఫిర్యాదులను అత్యంత బాధ్యతతో పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి అర్జీదారుతో నేరుగా మాట్లాడిన అనంతరమే ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. ప్రజల్లో 1100 సేవలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తును కూడా నిర్లక్ష్యం చేయరాదన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను సక్రమంగా పరిష్కరించకపోవడం వల్ల ఒకే సమస్యపై పలుమార్లు అర్జీలు వస్తున్నాయని పేర్కొంటూ, నాణ్యమైన పరిష్కారాలపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. గత నవంబర్, డిసెంబర్ నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న భూ సర్వేలను వాతావరణం అనుకూలించిన వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజల నుంచి అధిక సంఖ్యలో అర్జీలు కలెక్టరేట్‌కు రావడం స్థానిక స్థాయిలో ఫిర్యాదుల పరిష్కారం సరిగా జరగడం లేదనే విషయాన్ని సూచిస్తోందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం మండలాల వారీగా గ్రీవెన్స్ పరిష్కారాన్ని నిరంతరం సమీక్షిస్తోందని, ఆర్డీవోలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భూమి సరిహద్దులు, రికార్డులు లేదా భూ హక్కులకు సంబంధించిన ప్రతి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని, సమస్య చిన్నదైనా అత్యున్నత ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో ఎరువుల డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో అన్ని ఎరువుల దుకాణాలు, సహకార సంఘాలు ఉదయం 6.00 గంటలకే ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కువ మంది రైతులు వచ్చే కేంద్రాల వద్ద టెంట్లు ఏర్పాటు చేసి నీడతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రతి ఎరువుల దుకాణం, సొసైటీ వద్ద ధరల పట్టికతో పాటు కలెక్టరేట్ ఫోన్ నంబర్‌ను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. డివిజనల్ రెవెన్యూ అధికారులు, తహశీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు ప్రతిరోజూ ఎరువుల విక్రయాలను పర్యవేక్షిస్తూ అక్రమాలు, డైవర్షన్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూగర్భ జలాల పెరుగుదలకు ఫార్మ్ పాండ్స్ కీలకమని పేర్కొన్న కలెక్టర్, వర్షాకాలం ప్రారంభమైనందున మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్స్ పనులను ప్రతి మండలంలో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాబోయే నెల రోజుల పాటు ఆర్డీవోలు, ఎంపీడీవోలు ఈ పనులను ప్రతిరోజూ పర్యవేక్షించి వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. ఆత్కూరు గ్రామానికి చెందిన కౌలు రైతులు సాగుదారు హక్కు పత్రాలు (జజ=జ కార్డులు) అందలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రీ-సర్వే ప్రక్రియకు సీసీఆర్సీ కార్డుల పంపిణీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సంబంధిత రైతులకు ఈరోజే సీసీఆర్సీ కార్డులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, రీ-సర్వే ప్రక్రియ వేరుగా కొనసాగుతుందని, సాగుదారు హక్కు కార్డుల మంజూరులో ఎలాంటి ఆలస్యం ఉండదని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీ నరసింహ, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి. జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల సమస్యలకు బాలసభే వేదిక: సర్పంచ్ మద్దెల వనజ స్వామి.





**దౌల్తాబాద్, ఆగస్టు 3**
దౌల్తాబాద్ మండలంలోని గొడుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి అధ్యక్షతన బాలసభ నిర్వహించారు. బాలల కోసం బాలలే నిర్వహించుకునే ఈ సభలో విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మద్దెల వనజ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల, పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావం పెంపొందించేందుకు బాలసభలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, ప్రధానోపాధ్యాయులు బాల్‌రెడ్డి, వార్డు సభ్యులు దుర్గని నర్సింలు, అంగన్‌వాడీ టీచర్ రేఖ నాగరాణి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీహార్ ఉప ఎన్నికల్లో బీజేపీ ఓటమి!

**జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ ఘన విజయం!**



**హైదరాబాద్ :**
దేశ రాజకీయాల్లో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్తగా పేరు గాంచిన జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్, ప్రత్యక్ష ఎన్నికల తొలి పోరులోనే సంచలన విజయం నమోదు చేశారు. బిహార్‌లోని అత్యంత ప్రాధాన్యత కలిగిన బంకీపూర్ అసెంబ్లీ నియోజక వర్గ ఉపఎన్నికలో ఆయన ఘనవిజ యం సాధించారు. బీజేపీ అభ్యర్థి, తన సమీప ప్రత్యర్థి అయిన నీరజ్ కుమార్ సిన్హాపై 20 వేల ఓట్లకు పైగా భారీ మెజార్టీతో విజ యాన్ని అందుకొని తొలిసారి చట్టసభలో అడుగుపెడుతున్నారు.బంకీపూర్ నియోజక వర్గం నుంచి వరుస గా ఐదుసార్లు ఎమ్మె ల్యేగా గెలిచిన నితీన్ నబిన్ 2026 ఏప్రిల్ లో రాజ్యసభకు ఎన్నికవ్వడంతో ఈ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. బీజేపీ తరఫున నీరజ్ కుమార్ సిన్హా, ఆర్‌జేడీ తరఫున రేఖా కుమారి గుప్తా బరిలోకి దిగారు. జులై 30న పోలింగ్ జరగ్గా, ఆగస్టు 3న ఫలితాలు వెల్లడయ్యాయి.1995 నుంచి బీజేపీకి తిరుగులేని కంచు కోటగా ఉన్న ఈ స్థానంలో మరోసారి గెలుపు ఖాయమని భావించిన కమలం నేతలకు పీకే రూపం లో ఊహించని భంగ పాటు ఎదురైంది. మొత్తం 31 రౌండ్ల లెక్కింపులో తొలి రౌండ్ నుంచే పీకే స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ, రౌండ్ రౌండ్‌కూ మెజార్టీని పెంచుకుంటూ విజయాన్ని కైవసం చేసుకున్నారు.ఐక్యరాజ్యసమితిలో ప్రజారోగ్య నిపుణుడి గా పనిచేసిన ప్రశాంత్ కిశోర్, ఆ తర్వాత పొలిటికల్ కన్సల్టింగ్ సంస్థ 'ఐ-ప్యాక్' స్థాపించి రాజకీయ వ్యూహ కర్తగా మారారు. 2014 మోదీ ప్రచారం, 2015 బిహార్ మహాఘట్ బంధన్, 2019 ఏపీ వైఎస్సార్‌సీపీ, 2021 బెంగాల్ టీఎంసీ విజయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు.

# వాచ్మెన్ కుటుంబానికి ఆర్థిక చేయూత



**వలిగొండ ఆగస్టు 3** వలిగొండలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గత మూడు సంవత్సరములుగా వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్న కట్టంగూరి నర్సయ్య గౌడ్ ఇటీవల అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ మరియు ఉపాధ్యాయ బృందం మానవతావాద దృక్పథంతో స్పందించి సోమవారం జరిగిన దశదిన కర్మలో పాల్గొని ,నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి తమవంతుగా ఇరవై ఒక్క వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలేపాక నాగేందర్ ,కే సైదా రెడ్డి ,ఐ గోపి ,ఏ శ్రీనివాస్ ,జె విజయనిర్మల ,కే వెంకటేశ్వర్లు ,పి స్వామి, కె నవీన్ కుమార్ ,సిహెచ్ కవిత ,ఆర్ శివాజీ ,ఏ చంద్రకళ ,ఎం మల్లేశం, కే లక్ష్మి, ఇ. వెంకటేశం ,గులాం జిలాని ,ఎస్ లింగయ్య ,జీ స్వామి రాజ్ ,ఎం శారద బి రవీందర్ ,ఎం డి . అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ ఛానళ్లకు అక్రెడిటేషన్లు వెంటనే ఇవ్వాలి

-సమస్యను తక్షణమే పరిష్కరించాలి
-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





**హైదరాబాద్ :**
రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులతో కలిసి సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అక్రెడిటేషన్ల ప్రక్రియ ప్రారంభమై నాలుగైదు నెలలవుతున్నా, ఇంతవరకు అర్హులైన జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులు అందలేదని, ముఖ్యంగా కేబుల్ ఛానళ్ళకు సంబంధించిన జర్నలిస్టులకు ఒక్క కార్డు కూడా ఇవ్వలేదని మామిడి సోమయ్య అన్నారు. ఇప్పటివరకు అనేక కొర్రీలు పెట్టి కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ కార్డుల సమస్యను పరిష్కరించలేదని, జిల్లాల్లో డీపీఆర్వోలు కేబుల్ ఛానల్ జర్నలిస్టులను ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. అన్ని అర్హతలున్న కేబుల్ ఛానళ్ళకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులివ్వాలని, జిల్లా కేంద్రంలో స్టూడియో ఉండాలన్న నిబంధనను సడలిస్తూ సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎంఐబీ రిజిస్ట్రేషన్ తో ఐపీ బాక్స్ ల ద్వారా నడుస్తున్న అన్ని ఛానళ్ళకు కూడా అక్రెడిటేషన్ కార్డులివ్వాలని మామిడి సోమయ్య కోరారు. కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ల సమస్య అతి త్వరలోనే పరిష్కారమవుతుందని స్పెషల్ కమీషనర్ ముకుంద రెడ్డి అన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులందరికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్ ఆర్.శ్రీనివాస్ గౌడ్, కేబుల్ ఛానళ్ళ ప్రతినిధులు మహ్మద్ షఫీవుద్దీన్, జీవన్ కుమార్ గౌడ్, ఫారూఖ్ పటేల్, జూలూరు సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టీమిండియాలో సంజూ శాంసన్ శకం ముగిసిందా..




అపారమైన ప్రతిభ ఉన్నా అదృష్టం ఏమాత్రం కలిసిరాని భారత క్రికెటర్లలో సంజూ శాంసన్ పేరు ముందు వరుసలో ఉంటుంది. తాజాగా జట్టులో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జాతీయ జట్టులో అతని ప్రయాణం దాదాపు ముగిసినట్లే అనిపిస్తోంది. కుర్రాళ్ల రాక, వరుస వైఫల్యాలతో అతని పునరాగమనం ఇప్పుడు కత్తిమీద సాములా మారింది. సెలెక్టర్లు సైతం అతడిని పక్కనపెట్టడమే మంచిదనే కఠిన నిర్ణయానికి వచ్చేసినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.నిలకడలేమి.. అతిపెద్ద శత్రువు..సంజూ శాంసన్ బ్యాటింగ్ శైలి చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. అద్భుతమైన టైమింగ్, కళ్లు చెదిరే షాట్లతో మైదానంలో పరుగుల వరద పారించగల సత్తా అతడి సొంతం. అయితే జాతీయ జట్టు తరఫున ఆడుతున్నప్పుడు నిలకడ లేకపోవడం అతడికి అతిపెద్ద మైనస్‌గా మారింది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా ఏటా అదరగొట్టే ఈ కేరళ కుర్రాడు.. టీమిండియా జెర్సీ వేసుకున్నాక మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నాడు. వచ్చిన అడపా దడపా అవకాశాలను రెండు చేతులా ఒడిసిపట్టుకోవడంలో దారుణంగా విఫలమయ్యాడు. కొన్ని మ్యాచుల్లో అద్భుతంగా ఆడినా.. ఆ వెంటనే వరుసగా తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరడం అతడి కెరీర్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. ముఖ్యమైన ద్వైపాక్షిక సిరీస్‌లలో తనదైన మార్క్ చూపించలేకపోవడంతో సెలెక్టర్ల దృష్టిలో పడలేకపోయాడు. కేవలం అడపాదడపా మెరుపులు మాత్రమే జాతీయ జట్టులో సుదీర్ఘకాలం పాటు నిలబెట్టలేవన్న కఠిన వాస్తవం అతడికి ఇప్పుడు నెమ్మదిగా అర్థమవుతోంది.కుర్రాళ్ల రాకతో పెరిగిన తీవ్ర పోటీ.ప్రస్తుతం భారత క్రికెట్‌లో యువ రక్తం ఉరకలేస్తోంది. ముఖ్యంగా టాప్ ఆర్డర్, వికెట్ కీపర్ స్థానాలకు విపరీతమైన పోటీ నెలకొంది. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్ లాంటి కుర్రాళ్లు ఓపెనర్లుగా జట్టులో పాతుకుపోయారు. ఇక వికెట్ కీపర్ల విషయానికొస్తే.. భయంకరమైన రోడ్డు ప్రమాదం తర్వాత అద్భుతంగా పునరాగమనం చేసిన రిషబ్ పంత్ మేనేజ్‌మెంట్ తొలి ఎంపికగా మారాడు. మరోవైపు ఇషాన్ కిషన్, ధ్రువ్ జురెల్ లాంటి ప్రతిభావంతులు సైతం తమ వంతు అవకాశాల కోసం వేచిచూస్తున్నారు. మిడిలార్డర్‌లో రింకూ సింగ్, శివమ్ దూబే లాంటి హిట్టర్లు తమ స్థానాలను సుస్థిరం చేసుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ముప్పై ఏళ్లకు చేరువవుతున్న సంజూ శాంసన్‌కు తుది జట్టులో చోటు దక్కడం ఒక కలలాగే మిగిలిపోయేలా కనిపిస్తోంది. జట్టులోని ప్రతి స్థానానికి ఇద్దరు ముగ్గురు ఆటగాళ్లు పోటీపడుతున్న ప్రస్తుత తరుణంలో ఒకప్పటిలా ఫామ్ లేకున్నా అవకాశాలు దక్కడం అసాధ్యం.కొత్త మేనేజ్‌మెంట్ ప్రణాళికల్లో లేనట్లేనా?టీమిండియాలో ఇప్పుడు

# టీమిండియాలోకి దేశవాళీ సంచలనం ఎంట్రీ.. ఎందుకో తెలుసా?




శ్రీలంకతో త్వరలో జరగబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు టీమిండియాకు భారీ షాక్ తగిలింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మోకాలి గాయం తగ్గకపోవడంతో ఈ పర్యటనకు దూరం కానున్నాడు. బిసిసిఐ వైద్యాధికారుల సూచనల మేరకు బుమ్రా స్థానంలో జమ్మూ కాశ్మీర్ పేస్ ఆల్‌రౌండర్ ఆకిబ్ నబీని జట్టులోకి తీసుకునేందుకు రంగం సిద్ధమైంది.ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ సమయంలో జస్ప్రీత్ బుమ్రా ఎడమ మోకాలికి గాయమైంది. ఫిట్‌నెస్ సాధిస్తాడనే నమ్మకంతో శ్రీలంక పర్యటనకు ఎంపిక చేసినప్పటికీ, బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో అతడు బౌలింగ్ ప్రాక్టీస్ ప్రారంభించలేదు. రాబోయే ముఖ్యమైన మ్యాచ్‌లను దృష్టిలో ఉంచుకొని బుమ్రాపై అనవసర ఒత్తిడి తేకూడదని బిసిసిఐ వైద్య బృందం నిర్ణయించింది. వైద్యుల సలహా మేరకు అతడికి మరికొంత విశ్రాంతి నివ్వాలని సెలెక్టర్లు భావించారు.జమ్మూ కాశ్మీర్ సంచలనం ఆకిబ్ నబీకి ఊహించని ఛాన్స్..బుమ్రా దూరమవ్వడంతో జమ్మూ కాశ్మీర్‌కు చెందిన 29 ఏళ్ల పేస్ ఆల్‌రౌండర్ ఆకిబ్ నబీకి జాతీయ జట్టు నుంచి పిలుపు రావడం దాదాపు ఖాయమైంది. పర్వేజ్ రసూల్, ఉమ్రాన్ మాలిక్ తర్వాత జమ్మూ కాశ్మీర్ ప్రాంతం ఆధారంగా టీమిండియాకు ప్రాతినిధ్యం వహించనున్న మూడో ఆటగాడిగా నబీ నిలవనున్నాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో అతడు కనబరిచిన అద్భుతమైన ప్రదర్శనే అతడిని ఈ స్థాయికి తీసుకెళ్లింది.

# టీమిండియా హెడ్ కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్





భారత క్రికెట్ జట్టుకు కొత్త హెడ్ కోచ్ అవసరమా? గౌతమ్ గంభీర్ స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్‌కు పగ్గాలు అప్పగించాలా? జింబాబ్వేపై 3-0 తేడాతో సిరీస్ క్లీన్ స్వీప్ చేయడంతో సోషల్ మీడియాలో ఈ చర్చ తీవ్రమైంది. ఇంగ్లండ్‌లో ఘోర పరాజయాల తర్వాత, యువ జట్టును లక్ష్మణ్ విజయపథంలో నడిపించిన తీరు సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది.ఇంగ్లండ్ పర్యటనలో నిరాశ.. జింబాబ్వేలో రికార్డు విజయం..ఇటీవల ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో భారత జట్టు పేలవ ప్రదర్శనతో తీవ్ర నిరాశకు గురిచేసింది. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లో 4-0 తేడాతో వైట్‌వాష్ కావడంతో పాటు వన్డే సిరీస్‌ను సైతం కోల్పోయింది. ఐర్లాండ్‌పై కూడా ఓటమి పాలుకావడంతో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆ పీడకల లాంటి ఇంగ్లండ్ టూర్ తర్వాత, గంభీర్ సహా సీనియర్ సహాయక సిబ్బందికి బీసీసీఐ విశ్రాంతినిచ్చింది. ఈ నేపథ్యంలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌కు స్టాండ్-ఇన్ కోచ్‌గా వెళ్లిన వీవీఎస్ లక్ష్మణ్.. యువకులతో నిండిన జట్టును అద్భుతంగా నడిపించాడు. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో బరిలోకి దిగిన భారత కుర్రాళ్లు ఏకంగా 3-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి పాత పరాజయాలకు ప్రతీకారం తీర్చుకున్నారు.

ఇది కూడా చదవండి: చైనా గడ్డపై తెలుగమ్మాయి గర్జన.. వరల్డ్ కప్‌లో ఈషా సింగ్‌కు స్వర్ణం, మను భాకర్‌కు కాంస్యం!

నెట్టింట వైరల్‌గా మారిన డ్రెస్సింగ్ రూమ్ వీడియో..జింబాబ్వేపై అద్భుత విజయానంతరం బీసీసీఐ ఒక వీడియోను సోషల్ మీడియాలో పంచుకుంది. అందులో సిరీస్ విజయం తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్, కోచ్ వీవీఎస్ లక్ష్మణ్ ఒకరినొకరు ప్రశంసించుకోవడం కనిపించింది. ఆపత్కాలంలో జట్టును అద్భుతంగా నడిపించిన లక్ష్మణ్ క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపిన తీరును నెటిజన్లు ఆకాశానికెత్తుతున్నారు. ఇంగ్లండ్ టూర్‌లోని నెగిటివ్ వాతావరణం నుంచి కుర్రాళ్లను బయటకు తీసుకువచ్చి, వారికి పూర్తి స్వేచ్ఛనిచ్చిన విధానం అద్భుతమని కితాబిస్తున్నారు. ఈ వీడియో క్షణాల్లో వైరల్‌గా మారడంతో, సోషల్ మీడియాలో గంభీర్ వర్సెస్ లక్ష్మణ్ అనే సరికొత్త చర్చకు తెరలేచింది.గంభీర్‌ను తప్పించి లక్ష్మణ్‌ను తీసుకురావాలన్న ఫ్యాన్స్..

జింబాబ్వే సిరీస్ విజయం తర్వాత అభిమానులు గంభీర్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయి హెడ్ కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్‌ను వెంటనే నియమించాలంటూ బీసీసీఐకి సూచిస్తున్నారు. ప్రశాంతమైన వాతావరణంతో ఆటగాళ్లను ప్రోత్సహించడం లక్ష్మణ్ శైలి అని, గంభీర్ తీవ్రమైన స్వభావం జట్టుకు నష్టం

# భారత్‌లో బంగారం ధర రూ.37,000 మేర తగ్గినా, ప్రజలు ఎందుకు కొనడం లేదు..



ప్రజలకు బంగారంపై విరక్తి కలిగిందా? లేక ఏడాది పాటు బంగారం కొనుగోలుకు దూరంగా ఉండాలన్న ప్రధాని మోదీ విజ్ఞప్తిని మరీ సీరియస్‌గా తీసుకున్నారా? గణాంకాలు కూడా దాదాపు ఇలాంటి విషయాన్నే సూచిస్తున్నాయి. బంగారం చౌకగా లభిస్తున్నప్పటికీ, ప్రజలు దానికి దూరంగా ఉంటున్నారు. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ వారి 2026 రెండవ త్రైమాసిక నివేదిక ప్రకారం, బంగారం డిమాండ్ 6 శాతం మేర పడిపోయింది. ప్రజలు బంగారం కొనడానికి వెనుకాడుతున్నారు.

డబ్ల్యూజీసీ నివేదిక ప్రకారం, ఏప్రిల్-జూన్ 2026 త్రైమాసికంలో భారతదేశంలో బంగారం డిమాండ్ గతేడాదితో పోలిస్తే 6% తగ్గి 131.4 టన్నులకు పడిపోయింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో బంగారం డిమాండ్ 139.7 టన్నులకు చేరుకుంది. బంగారం ధరల విషయానికొస్తే, జనవరి నుంచి ధర రూ.37,000 మేర తగ్గింది. బంగారం ధరలు పడిపోయినప్పటికీ, డిమాండ్‌లో ఎలాంటి మార్పు లేదు. ఆభరణాల డిమాండ్ 15% కంటే ఎక్కువగా తగ్గి, 88.8 టన్నుల నుంచి 75.1 టన్నులకు పడిపోయింది.

బంగారం ఎంత చౌకగా మారింది?

ఇరాన్ యుద్ధం, పెరుగుతున్న ముడి చమురు ధరలు బంగారం ధరలపై గణనీయమైన ఒత్తిడిని తెచ్చిపెట్టాయి. ముడి చమురు ధరలు వేగంగా పడిపోతున్నాయి. జనవరి 29న, 10 గ్రాముల బంగారం ధర రూ.1.79 లక్షలకు చేరి గరిష్ట స్థాయికి చేరుకుంది. కానీ అప్పటి నుండి బంగారం ధర క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర రూ.1.42 లక్షలకు చేరింది. అంటే, యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి 10 గ్రాముల బంగారం ధర సుమారుగా రూ.37,000 మేర తగ్గిపోయింది. సాధారణంగా ధరలు తగ్గిన తర్వాత కొనుగోళ్లు పెరుగుతాయి. కానీ భారతదేశంలో బంగారం డిమాండ్ గణనీయంగా పడిపోయింది.భారతదేశంలో బంగారం డిమాండ్ తగ్గడానికి కారణం ఏమిటి?బంగారం దిగుమతులపై పెరిగిన పన్ను: గల్ఫ్ యుద్ధ సమయంలో ప్రభుత్వం బంగారంపై దిగుమతి సుంకాన్ని 6% నుండి 15%కి పెంచింది. దీనివల్ల బంగారం దిగుమతుల వ్యయం పెరిగి, కొనుగోళ్లు మందగించాయి. ఏప్రిల్-జూన్ 2026 త్రైమాసికంలో బంగారం దిగుమతులు గతేడాదితో పోలిస్తే 23% తగ్గి 98.1 టన్నులకు పడిపోయాయి.ప్రధాని మోదీ విజ్ఞప్తి ప్రభావం చూపింద: ఏడాది పాటు బంగారం కొనుగోలుకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బంగారం దిగుమతులపై వెచ్చించే విదేశీ మారక నిల్వల భారాన్ని తగ్గించేందుకు ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ప్రధాని విజ్ఞప్తి

# జియో యూజర్లకు భారీ గుడ్‌న్యూస్.




రిలయన్స్ జియో తన లక్షలాది మంది వినియోగదారులకు ఒక అద్భుతమైన సర్‌ప్రైజ్ ఇచ్చింది. రిలయన్స్ జియో రూ.10,000 విలువైన కొత్త 'ఫ్రీడమ్ ఆఫర్'ను ప్రారంభించింది. ఇది గృహ వినియోగదారుల కోసం ఉద్దేశించిన ఒక కొత్త ప్లాన్. ఈ గృహ విభాగంలో ఫైబర్, ఎయిర్‌ఫైబర్ రెండూ ఉంటాయి. ఈ ప్లాన్ జియో వెబ్‌సైట్, మొబైల్ యాప్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది. దీనిని 2026 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రవేశపెట్టారు. భారతదేశానికి ఎంతో ప్రత్యేకమైన ఈ రోజుకు ముందే రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం ఈ ఆఫర్‌ను సైలెంట్‌గా ప్రవేశపెట్టింది. ఈ ప్యాక్ ఆసక్తికరంగా ఉంది. ఎందుకంటే ఇది 15 నెలల సర్వీస్ వ్యాలిడిటీని అందిస్తుంది. ఇది కాకుండా, 15 నెలల సర్వీస్ వ్యాలిడిటీని అందించే మరో బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ జియో వద్ద లేదు. ఈ బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ ప్రయోజనాలను తెలుసుకుందాం.రిలయన్స్ జియో తన రూ.10,000 ఫ్రీడమ్ ప్యాక్‌తో 15 నెలల సర్వీస్ వ్యాలిడిటీని అందిస్తోంది. ఈ బ్రాడ్‌బ్యాండ్ ప్యాక్ డౌన్‌లోడ్, అప్‌లోడ్ రెండింటికీ 100ఎంబీపీఎస్ వేగవంతమైన ఇంటర్నెట్ స్పీడ్‌ను అందిస్తుంది. వినియోగదారులకు ఉచిత వాయిస్ కాలింగ్ కూడా లభిస్తుంది. అదనంగా, ఈ ప్లాన్ 1,000కు పైగా టీవీ ఛానెళ్లకు యాక్సెస్‌ను కూడా అందిస్తుంది. వీటిని వారు జియోటీవీ యాప్ ద్వారా చూడవచ్చు. మంచి విషయం ఏమిటంటే, వీటన్నిటి కోసం కస్టమర్లు కేవలం ఒకేసారి చెల్లింపు చేస్తే సరిపోతుంది. ఈ ప్లాన్‌లు ప్రత్యేకంగా ఒకేసారి చెల్లింపును ఇష్టపడేవారి కోసం, తరచుగా రీఛార్జ్‌ల ఇబ్బందిని కోరుకోని వారి కోసం రూపొందించింది.ఈ ప్లాన్‌తో పాటు అనేక ఉచిత ఓటీటీ (ఓవర్-ది-టాప్) సబ్‌స్క్రిప్షన్‌లు లభిస్తాయి. వీటిలో జియోహాట్‌స్టార్, సోనీలివ్, జీ5, సన్‌నెక్స్ట్, హోయ్‌చోయ్, డిస్కవరీం, టైమ్స్‌ప్లే, తరంగ్‌ప్లస్, ఈరోస్‌నౌ, లయన్స్‌గేట్ ప్లే, షెమరూమీ, ఈటీవీ విన్ ఉన్నాయి. ఈ 12 ఓటీటీ ప్రయోజనాలు, వినియోగదారులు తమకు

# దేశంలో పెరిగిన బొగ్గు ఉత్పత్తి.. రవాణా సామర్థ్యం



దేశానికి విద్యుత్ వెలుగులు.. దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కోల్ రంగం.. బొగ్గు ఉత్పత్తి.. రవాణాలో దూసుకుపోతంది. 2025 జులై నెలతో పోలిస్తే, జూలై 2026లో భారతదేశ బొగ్గు ఉత్పత్తి 7.51 శాతం వృద్ధిని నమోదు చేసింది. జూలై లో దేశంలో మొత్తం బొగ్గు ఉత్పత్తి 69.75 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది జూలై 2025లో ఉత్పత్తి అయిన 64.88 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ. గత నెల బొగ్గు రవాణా గతేడాదితో పోలిస్తే 17.34 శాతం బలమైన వృద్ధిని కనబరిచింది. గత సంవత్సరం 73.57 మెట్రిక్ టన్నులతో పోలిస్తే, ఈసారి ఇది 86.33 మెట్రిక్ టన్నులకు చేరుకుంది.బొగ్గు ఉత్పత్తి, రవాణాలో చోటు చేసుకుంటున్న వృద్ధి, బొగ్గు రంగంలో స్థిరమైన సరఫరా కార్యాచరణ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ నిరంతర నిబద్ధత ప్రయత్నాలను స్పష్టం చేస్తుంది. 2026-27 ఆర్థిక సంవండియా లిమిటెడ్ బొగ్గు రవాణా కూడా 6.81 శాతం వృద్ధిని నమోదు చేసింది.సుస్థిర వృద్ధిని త్సరంలో జూలై వరకు బొగ్గు ఉత్పత్తి 302.24 మెట్రిక్ టన్నులుగా ఉండగా, బొగ్గు రవాణా 354.70 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 5.87 శాతం వృద్ధిని నమోదు చేసింది.కోల్ ఇండియా లిమిటెడ్ ద్వారా జూలై ఉత్పత్తి గణాంకాలకు 50.35 మెట్రిక్ టన్నులు ఉండగా గతేడాదితో పోలిస్తే 8.42 వృద్ధిని సాధించింది. కోల్ ఇండియా లిమిటెడ్ జూలైలో 63.67 మెట్రిక్ టన్నుల బొగ్గును రవాణా చేసింది. 2025 జూలైలో రవాణా చేసిన బొగ్గుతో పోలిస్తే 17.43 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే, 2026-27 ఆర్థిక సంవత్సరంలో జూలై వరకు కోల్ ఇండియా లిమిటెడ్ బొగ్గు రవాణా కూడా 6.81 శాతం వృద్ధిని నమోదు చేసింది.సుస్థిర వృద్ధిని సాధించడం, బొగ్గు లభ్యతను మెరుగుపరచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం వంటి వాటికి బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రాధాన్యతగా తీసుకుంది. భవిష్యత్తులో భారతదేశ వృద్ధిని మరింత ముందుకు నడిపించడంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

మంగళవారం,
ఆగస్టు 04, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## నాకు 5 వేలు, 10 వేల రూపాయలతో బ్రతకడం కూడా తెలుసు..:



జబర్దస్త్ ద్వారా కేవలం నటులు మాత్రమే కాదు యాంకర్స్ కూడా మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. అనసూయ, రష్మీ గౌతమ్ లాంటి వారు మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ కామెడీ షో ద్వారానే.. అలాగే ఆ మధ్య జబర్దస్త్ ద్వారా యాంకర్ గా మారింది ఓ ముద్దగుమ్మ ఆమె సౌమ్య రావు. సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి సౌమ్య రావు. ఇక జబర్దస్త్ ద్వారా ఈ అమ్మడు మంచి గుర్తింపు తెచ్చుకుంది. యాంకర్ గా చేసింది కొన్ని రోజులే కానీ తన మాటలతో , చలాకీ తనంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ఇక జబర్దస్త్ నుంచి బయటకు వచ్చిన తర్వాత పలు టీవీ షోల్లో పాల్గొంది. అలాగే కొన్ని ఇంటర్వ్యూల్లో ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో ఆమె కొన్ని ఎమోషనల్ కామెంట్స్ చేసింది. ఈ ఇంటర్వ్యూలో తన యూట్యూబ్ రెవెన్యూ, నెలవారీ ఖర్చులు, లైఫ్ స్టైల్ , ప్రేమ జీవితం గురించి పలు విషయాలను పంచుకుంది.యాంకర్ గా చేసింది కొన్ని రోజులే కానీ తన మాటలతో , చలాకీ తనంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ఇక జబర్దస్త్ నుంచి బయటకు వచ్చిన తర్వాత పలు టీవీ షోల్లో పాల్గొంది. అలాగే కొన్ని ఇంటర్వ్యూల్లో ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో ఆమె కొన్ని ఎమోషనల్ కామెంట్స్ చేసింది. ఈ ఇంటర్వ్యూలో తన యూట్యూబ్ రెవెన్యూ, నెలవారీ ఖర్చులు, లైఫ్ స్టైల్ , ప్రేమ జీవితం గురించి పలు విషయాలను పంచుకుంది.ముందుగా, తన సోషల్ మీడియా వాడకం గురించి మాట్లాడుతూ..ఇన్‌స్టాగ్రామ్‌లో తాను మంచి మేకప్ వేసుకున్నా, మంచి డ్రెస్ వేసుకున్నా అవుట్‌ఫిట్ చూపించడానికి మాత్రమే పెడతానని, కానీ కొంతమంది తినే ఫుడ్ నుంచి ఇంట్లోకి వచ్చిన కాక్రోచ్ వరకు మొత్తం షేర్ చేస్తుంటారు అని తెలిపింది. అలాగే తన యూట్యూబ్ ఛానెల్ గురించి మాట్లాడుతూ..ముందుగా, తన సోషల్ మీడియా వాడకం గురించి మాట్లాడుతూ..ఇన్‌స్టాగ్రామ్‌లో తాను

## ఇండస్ట్రీలో వాడు నా బెస్ట్ ఫ్రెండ్



దర్శకుడు అనిల్ రావిపూడి తన సినీ ప్రయాణం, నటులతో తన అనుబంధం గురించి ఆసక్తికర విషయాలను గతంలో ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఐడ్రీమ్ బాపట్ల ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన ప్రారంభ రోజుల గురించి ప్రస్తావించారు. ఆ సమయంలో నటులు తనను ఇల్-ట్రీట్ చేయడం వంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని, తాను "యూజర్ ఫ్రెండ్లీ" స్వభావం కలవాడినని తెలిపారు. ఒక రచయితగా, అసోసియేట్ డైరెక్టర్‌గా ఏకకాలంలో పనిచేయడం తనకు ఎంతో మేలు చేసిందని ఆయన వివరించారు. నటులు డైలాగులు మార్చడంలో లేదా మెరుగుపరచడంలో తనతో ఎక్కువ సమయం గడిపేవారని, రైటింగ్ అనేది తనకు ఎప్పుడూ ఒక కవచంలా నిలిచిందని అనిల్ పేర్కొన్నారు.నటులతో తన అనుబంధం గురించి చెబుతూ, శ్రీనివాసరెడ్డితో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పటి నుంచే శ్రీనివాసరెడ్డి తనకు చాలా దగ్గరని, అందుకే తన సినిమాల్లో ఆయనకు ఎప్పుడూ ఒక చిన్న స్పెషల్ రోల్ ఉంటుందని అనిల్ రావిపూడి తెలిపారు. ఇది తన సినీ ప్రయాణంలో నటులతో ఏర్పడిన దృఢమైన బంధానికి నిదర్శనమని ఆయన అన్నారు. అలాగే, నటుడు సప్తగిరితో తనకున్న స్నేహం గురించి కూడా అనిల్ రావిపూడి మాట్లాడారు. ఇద్దరూ "ఒరేయ్ ఒరేయ్" అని పిలుచుకునేంత మంచి స్నేహితులని ఆయన స్పష్టం చేశారు. అయితే, సప్తగిరి తన సినిమాల్లో ఎక్కువ కనిపించకపోవడానికి గల కారణాన్ని ఆయన వివరించారు.సప్తగిరి కేవలం ఒకటి రెండు సీన్లు అయితే చేయనని అంటాడని, పూర్తి నిడివి గల, అతనికి తగ్గ మంచి పాత్ర వచ్చినప్పుడు మాత్రమే చేస్తానని చెబుతాడని అనిల్ రావిపూడి తెలిపారు. అందుకే అలాంటి పాత్ర దొరికినప్పుడు తప్పకుండా తీసుకుంటానని ఆయన అన్నారు. ఒకటి రెండు మంచి

## వయసులో నాకంటే చిన్నోడు.. కానీ అతడి యాక్టింగ్ చూసి కాళ్లపై పడిపోయా



ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ళ భరణి తన సినీ ప్రస్థానంలో ఎదురైన కొన్ని కీలక మలుపులు, అనుభవాలను పంచుకున్నారు. రచయితగా ఆయనకు లేడీస్ టైలర్ సినిమా ప్రధాన బ్రేక్ థ్రూగా నిలిచింది. దర్శకుడు వంశీ పరిచయంతో ఈ సినిమాకు ఏడు సన్నివేశాలు ఒక్క రోజులోనే రాసిచ్చినట్లు భరణి గుర్తుచేసుకున్నారు. లేడీస్ టైలర్ తర్వాత వంశీతో కలిసి కనకమహాలక్ష్మి రికార్డింగ్, లాయర్ సుహాసిని, లింగబాబు లవ్ స్టోరీ, చెట్టు కింద ప్లీడర్ వంటి అరడజనుకు పైగా చిత్రాలకు పనిచేశారు. యమలీల చిత్రంతో ఒక ఏడాదిలో ఇరవై ఆరు సినిమాలు చేసే అవకాశం వచ్చిందని, అది మానవాతీతమైన స్థితి అని పేర్కొన్నారు. ఈవీవీ సత్యనారాయణ, ఎస్.వి. కృష్ణా రెడ్డిల దర్శకత్వంలో నటించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాఘవేంద్రరావు, వి.వి. వినాయక్, పూరీ జగన్నాథ్ వంటి పలువురు దర్శకులతో కలిసి పనిచేశారు. తన కెరీర్‌లో కొన్ని చేదు అనుభవాలను కూడా తనికెళ్ళ భరణి గుర్తుచేసుకున్నారు. క్రాంతి కుమార్ దర్శకత్వంలో ఒక చిత్రానికి మెయిన్ విలన్‌గా తనను ఎంపిక చేసి, తర్వాత వేరొకరితో ఆ పాత్ర చేయించిన సంఘటనను వివరించారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరిగిన ప్రారంభోత్సవానికి వెళ్లగా, తాను ఆ పాత్రలో లేనని తెలిసి నిరాశ చెందానని తెలిపారు.మరొక ముఖ్యమైన చేదు అనుభవం దర్శకుడు మణిరత్నంతో ముడిపడి ఉంది. ఒక సందర్భంలో దళపతి చిత్రం కోసం మణిరత్నం తనను పిలిపించి కథ చెప్పి, ఫొటోషూట్ కూడా చేయించారు. అయితే, ఆ పాత్రకు తాను చాలా చిన్న వయస్కుడిగా ఉన్నానని, వయసు మళ్లిన వ్యక్తి అవసరమని మణిరత్నం చెప్పడంతో ఆ అవకాశం చేజారిపోయింది. ఆ పాత్రను ప్రముఖ నటుడు అమ్రిష్ పురి పోషించారు. మణిరత్నం సినిమా కోల్పోయిన బాధ చాలా కాలం వేధించిందని భరణి అన్నారు. ఈ చేదు అనుభవం, చాలా ఏళ్ల తర్వాత తీరిపోయిందని తనికెళ్ళ భరణి వివరించారు. పొన్నియిన్ సెల్వన్ చిత్రం కోసం మణిరత్నం కార్యాలయం నుండి తనకు పిలుపు వచ్చిందని, తెలుగు సంభాషణలు రాయడానికి అవకాశం లభించిందని తెలిపారు.

## స్నేహితుల దినోత్సవ ప్రత్యేకం: ఒంటరిగా కాదు కలిసి ఎదిగాడు



: సినీ పరిశ్రమలో, విజయం తరచుగా సంబంధాలను మార్చేస్తుంది. కెరీర్‌లు పెరిగేకొద్దీ, పరిచయాల వలయం చిన్నదవుతుంది. పాత స్నేహాల స్థానంలో కొత్త బంధాలు ఏర్పడతాయి, అలాగే ఒకప్పుడు ప్రయాణంలో భాగమైన వ్యక్తులు నెమ్మదిగా తెరమరుగున పడిపోతారు. కానీ అల్లు అర్జున్ ప్రయాణం ఒక విభిన్నమైన కారణంతో ప్రత్యేకంగా నిలిచింది. సంవత్సరాలుగా, అతను కేవలం ఒక విజయవంతమైన కెరీర్‌ను మాత్రమే కాకుండా, తనతో పాటు ఎదిగిన వ్యక్తుల సమూహాన్ని కూడా నిర్మించుకున్నాడు. కొన్ని నెలల క్రితం, ఆా23 ప్రకటించినప్పుడు, మైత్రి మూవీ మేకర్స్‌తో పాటు అల్లు అర్జున్ యొక్క అత్యంత సన్నిహితులైన నలుగురు స్నేహితులు సహ-నిర్మాతలుగా చేరడాన్ని చాలామంది గమనించారు. బన్నీ వాస్, సందీప్ రామినేని, నటరాజ్ పిళ్ళై మరియు స్వాతి ఇంతటి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో భాగం కావడం కేవలం నిర్మాణ భాగస్వామ్యం కంటే లోతైన విషయాన్ని ప్రతిబింబించింది; అది సంవత్సరాల తరబడి ఉన్న నమ్మకాన్ని, స్నేహాన్ని ప్రతిబింబించింది.సంవత్సరాలుగా అల్లు అర్జున్ సన్నిహిత వర్గంలో ఉన్న చాలా మంది, నిర్మాతలుగా అలాగే పారిశ్రామికవేత్తలుగా తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ఎస్.కె.ఎన్, శరత్ చంద్రనాయుడు, వంశీ నందిపాటి, ధీరజ్ మొగిలినేని, ఏలూరు శ్రీను వంటి వారందరూ ఆయన సన్నిహిత వర్గంలో ఉంటూనే పరిశ్రమలో తమకంటూ ఒక ప్రత్యేక మార్గాన్ని ఏర్పరచుకున్నారు. ప్రతి వ్యక్తి ప్రయాణం వారిదే, అది వారి కృషి, ప్రతిభ అలాగే పట్టుదలతో నిర్మించబడుతుంది. అదే సమయంలో, అల్లు అర్జున్ తన చుట్టూ ఉన్నవారిని నిరంతరం ప్రోత్సహిస్తూ, వారిపై నమ్మకంతో బాధ్యతలు అప్పగిస్తూ, వారు ఎదగడానికి అనువైన వాతావరణాన్ని కల్పించారని పరిశ్రమలోని చాలా మంది గమనించారు. బహుశా అదే ఆయన ప్రయాణాన్ని ప్రత్యేకంగా నిలుపుతుంది.ఆయన కేవలం సినిమాలను

## అతనంటే నాకు పిచ్చి .. నా గదినిండా ఆ హీరో ఫొటోలే.



ఫోక్స్ సాంగ్స్ తో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. చూడచక్కని రూపంతో చక్కటి డాన్స్ తో కట్టిపడేస్తుంది ఫోక్ డాన్సర్ నాగ దుర్గ. ఈ చిన్నదానికి సినిమా హీరోయిన్స్ కు మంచి క్రేజ్ ఉంది. ఈ అమ్మడి సాంగ్స్ యూట్యూబ్ లో మిలియన్ వ్యూస్ సొంతం చేసుకుంటూ దూసుకుపోతున్నాయి. ఫోక్ సాంగ్స్ తో పాటు పలు ఇంటర్వ్యూల్లోనూ పాల్గొంటుంది ఈ చిన్నది. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో నాగ దుర్గ ఆసక్తికర కామెంట్స్ చేసింది.ఈ ఇంటర్వ్యూలో ఆమె తన అభిమాన హీరో గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తాను ప్రభాస్‌కు డై హార్డ్ ఫ్యాన్ అని తెలిపింది. సినిమా థియేటర్లలో ప్రభాస్ సినిమాలను చూస్తున్నప్పుడు ఆమెకు ఫ్యాన్ గర్ల్ మూమెంట్స్ ఉంటాయని, సాధారణంగా చప్పట్లు కొట్టే అమ్మాయిలా కాకుండా, పేపర్స్ ఎగరేస్తూ ఎంజాయ్ చేస్తా అని తెలిపింది. చిన్నతనం నుంచే ప్రభాస్ పై అభిమానాన్ని పెంచుకున్నా అని తెలిపింది.ఈ ఇంటర్వ్యూలో ఆమె తన అభిమాన హీరో గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తాను ప్రభాస్‌కు డై హార్డ్ ఫ్యాన్ అని తెలిపింది. సినిమా థియేటర్లలో ప్రభాస్ సినిమాలను చూస్తున్నప్పుడు ఆమెకు ఫ్యాన్ గర్ల్ మూమెంట్స్ ఉంటాయని, సాధారణంగా చప్పట్లు కొట్టే అమ్మాయిలా కాకుండా, పేపర్స్ ఎగరేస్తూ ఎంజాయ్ చేస్తా అని తెలిపింది. చిన్నతనం నుంచే ప్రభాస్ పై అభిమానాన్ని పెంచుకున్నా అని తెలిపింది.ప్రభాస్ సినిమా విడుదలైతే మొదటి రోజు, రెండవ రోజు టిక్కెట్లు కొని స్నేహితులకు ఇచ్చేదాన్ని. వినాయక చవితి కార్యక్రమాల సమయంలో, జానపద పాటలకు డాన్స్ వేసేసమయంలో నన్ను ప్రభాస్ పాటలకు డాన్స్ చేయమని అడిగేవారు. ప్రభాస్ పాట చేయమని అడిగితే మాత్రం కాదనకుండా డాన్స్ చేసేదాన్ని అని తెలిపింది నాగ దుర్గ. ప్రభాస్ కోసం ఏమైనా చేస్తానని తెలిపింది.

ప్రభాస్ సినిమా విడుదలైతే మొదటి రోజు, రెండవ

## ఓటీటీలోకి 'లెనిన్'! అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీల సూపర్ హిట్ సినిమా స్ట్రీమింగ్ ఎప్పటినుంచంటే?




2015లో అఖిల్ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు అక్కినేని అఖిల్. ఇందులో అతని యాక్టింగ్ కు మార్కులు పడినా సినిమా ఆడలేదు. ఆ తర్వాత కూడా అఖిల్ చాలా సినిమాలు చేసినా సాలిడ్ సక్సెస్ రాలేదు. అయితే లెనిన్ సినిమా రూపంలో ఎట్టకేలకు ఓ మంచి విజయాన్ని అందుకున్నాడు అఖిల్. జులై 10న విడుదలైన ఈ ప్రేమకథా చిత్రం అఖిల్ కు మర్చిపోలేని విజయాన్ని అందించింది. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ అందుకున్న లెనిన్ ఆ తర్వాత బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కలెక్షన్లు రాబట్టింది. మొదటి మూడు రోజుల్లోనే రూ. 50 కోట్ల క్లబ్ లో చేరిన లెనిన్ ఇప్పటివరకు సుమారు రూ. 90 కోట్ల వరకు రాబట్టిందని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. సుమారు రూ. 45 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమాకు ఇప్పటికే భారీగా లాభాలు వచ్చాయని తెలుస్తోంది. ఇప్పటికీ చాలా చోట్ల లెనిన్ సినిమా థియేటర్లలో ఆడుతోంది. ఈ నేపథ్యంలో ఓటీటీలోనూ అఖిల్ సినిమాను చూడాలని చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో లెనిన్ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ పై ఒక ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చిందిఖిల్ లెనిన్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 సొంతం

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com